మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



# రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం:పేట ఎమ్మెల్యే

**కోయిల్‌కొండ,జూన్ 03 ప్రభాతవార్త :** రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని నారాయణపేట ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రమైన కోయిలకొండలో రైతు వేదిక దగ్గర ఏర్పాటు చేసిన సమావేశంలో రైతులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ఆర్థికంగా ఆదుకోవడం జరిగిందన్నారు. కోయిల్‌కొండ మండలానికి సాగునీరు తేవడమే తన ముందున్న లక్ష్యం అన్నారు. త్వరలోనే కోయిల్‌కొండ మండలానికి సాగునీరు తేవడమే తన ముందున్న లక్ష్యం అన్నారు.త్వరలోనే కోయిలకొండ మండలానికి సాగునీరు తెచ్చి బీడు భూములను సాగు భూములుగా మార్చేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. రైతు దినోత్సవం సందర్భంగా మండలంలోని అన్ని రైతు వేదికల దగ్గర రైతు దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవడం జరిగింది. కార్యక్రమంలో నారాయణపేట బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త, ఎమ్మెల్యే సోదరుడు ఎస్. రవిందర్‌రెడ్డి, ఎంపిపి శశికళ, జడ్పీటిసి విజయభాస్కర్‌రెడ్డి, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, కోయిల్‌కొండ సర్పంచ్ బి. కృష్ణ, మండల రైతు సమన్వయకర్త మల్లయ్య యాదవ్, మండల సింగిల్‌విండో ఛైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా రైతు సమన్వయ కమిటి సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డి

# అట్టహాసంగా రైతు దినోత్సవ కార్యక్రమం...

**- కాలానుగుణంగా సేద్యపు సమయాల్లో పంటల్లో మార్పులు చేసుకొని రైతులు అధిక లాభాలు గడించాలి:జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్ 03 ప్రభాతవార్త:**కాలానుగుణంగా సేద్యపు సమయాల్లో పంటల్లో మార్పులు చేసుకుంటే రైతులు అత్యధిక లాభాలు అర్జించవచ్చునని జిల్లా కలెక్టర్ పి. ఉదయ్‌కుమార్ సూచించారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నాగర్‌కర్నూల్ జిల్లాలోని 143 రైతు వేధికల్లో శణివారం రైతు దినోత్సవ కార్యక్రమాలు నిర్వహించగా జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్, కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డిలతో కలిసి కొల్లాపూర్ మండలం సోమశిల క్లస్టర్ పరిధిలోని రామాపురం రైతు వేధికలో పాల్గొన్నారు. క్లస్టర్‌లోని చుట్టు ప్రక్కల గ్రామాల నుంచి రైతులు ఎడ్ల బండ్లు, ట్రాక్టర్లను అలంకరణ చేసుకొని డప్పు వాయిధ్యాలతో ర్యాలీగా రైతు వేధికకు చేరుకోగా రామాపురం రైతు వేధికలో ఒక గొప్ప పండుగ వాతావరణం నెలకొంది. ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డితో కలిసి కలెక్టర్ ఎడ్ల బండిపై ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం రైతు వేధికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి సందేశాన్ని ఏఈఓ రైతులకు చదివి వినిపించారు. 2014లో తెలంగాణ సిద్ధించినప్పుడు రైతులది తీరని దుఖమని, సాగునీరు, విద్యుత్ లేక పంట పెట్టుబడి లేక అప్పుల పాలై దళారుల చేతిలో మోసపోయి అప్పుల బాధతో దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారు. ఇలాంటి దుస్థితిని ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు 9 సంవత్సరాల కాలంలో పూర్తిగా మార్చేసి రైతుల కళ్లలో ఆనందం నింపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా దశాబ్ది ఉత్సవాలను రైతు దినోత్సవాలతో ప్రారంభించుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో సాగునీరు పుష్కలంగా ఉందని, జిల్లాలో వరి సాగునీరు గణనీయంగా పెరిగిందని, అకాల వర్షాల ఇబ్బందులకు గురవుతున్నారని, అందుకు వరి పంటలను రైతులు ఒక నెల ముందుకు జరుపుకోవాలని కలెక్టర్ రైతులకు అవగాహన కల్పించారు. జూన్ మాసంలో పంట చేతికి రాకపోవడంతో వడగండ్ల వర్షాలతో రైతులు అధికంగా నష్టపోతున్నారని, రైతులు నష్టపోకుండా ఉండాలంటే తమ పంటను ఒక నెల ముందుకు జరుపుకోవాలని కోరారు. రైతులందరికి కలెక్టర్ రైతు దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ రైతుబంధు, రైతు భీమా రైతులకు అందజేయడంతో రైతుల గుండెల్లో కేసీఆర్ చెరగని ముద్ర వేశారన్నారు. కొల్లాపూర్‌కు మాత శిశు ఆరోగ్య కేంద్రం, 100 పడకల ఆసుపత్రి, దయాలసిస్ కేంద్రం, పాలిటెక్నిక్, హర్టికల్చర్, 8 జూనియర్ కళాశాలలు, కొల్లాపూర్‌కు మామిడి మార్కెట్, గోపాల్ దిన్నెలింక్ కెనాల్‌కు నిధులు మంజూరయ్యాయని ఆయన పేర్కొన్నారు. సోమశిల బ్రిడ్జితో కొల్లాపూర్ సంపూర్ణ అభివృద్ధి సాధిస్తుందన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓ హన్మనాయక్, తహసీల్దార్ శ్రీనివాస్, సర్పంచ్ నాగమణి, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, రైతు ప్రజా ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు ఉన్నారు.



రైతు వేదిక వద్దకు ఎడ్ల బండిపై వస్తున్న ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

# నాడు ఎడారి.. నేడు నిండు కుండలు..!

- పాలమూరు లాంటి జిల్లాలో సైతం రెండు పంటలు పండిస్తున్నాం
- దేశానికి అన్నం పెట్టే రైతు నిజాయితీ పరుడు
- దేశానికి అవసరమయ్యే ధాన్యంలో సగానికి పైగా తెలంగాణనే పండిస్తున్నది
- రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్ ప్రతినిధి,జూన్03 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ఎండాకాలంలో సైతం చెరువులు, అలుగులు పారుతూ రెండు పంటలను పుష్కలంగా పండిస్తున్నాయని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శనివారం ఆయన మహబూబ్‌నగర్ జిల్లా, మహబూబ్‌నగర్ మండలం కోడూరు గ్రామ క్లస్టర్ రైతు వేదికలో ఏర్పాటు చేసిన రైతు దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భగా మంత్రి రైతులనుద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ రాకపూర్వం విద్యుత్, సాగునీరు లేక చెరువులు ఎండిపోయి వ్యవసాయం చేయలేక బతుకుదెరువు కోసం రైతులు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లే పరిస్థితులు ఉండేవని, రైతులు కూలీలుగా మారిపోయారని, అలాంటిది తెలంగాణ వచ్చిన తర్వాత 24 గంటలు ఉచిత విద్యుత్‌తో పాటు, సాగునీరు, రైతుబంధు, రైతుభీమా, మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి తాగునీరు, పెన్షన్ ఇస్తున్నామని తెలిపారు. తెలంగాణ వచ్చిన తర్వాత ప్రజల గౌరవం పెరిగిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం దేశంలో సగానికి పైగా 56 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని పండిస్తున్నదని తెలిపారు. 70 ఏళ్లుగా అనేక కష్టాలు పడిన ప్రజలు ఇప్పుడు వ్యవసాయంతో పాటు, పరిశ్రమల ద్వారా లాభపడుతున్నారని, పాలమూరు, రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పూర్తి అయితే మహబూబ్‌నగర్ జిల్లా అంతట కాల్వల ద్వారా నీరు పారిస్తామని, దీంతో మహబూబ్‌నగర్ జిల్లా స్వరూపం మారిపోతుందని, సమస్యలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఒక్క కోడూరు గ్రామంలోనే 1219 మంది రైతులకు 100 కోట్ల రూపాయలు రైతుబంధు కింద పెట్టుబడిగా ఇవ్వడం జరిగిందని మంత్రి వెల్లడించారు.అంతేకాక 214 మంది రైతులు చనిపోతే 10కోట్ల 70 లక్షల రూపాయలు రైతుభీమా కింద వారి కుటుంబాలకు ఇచ్చామని, గతంలో ఏ ప్రభుత్వం రైతుల ధాన్యాన్ని వారి ఇంటి దగ్గర కొనుగోలు చేయలేదని, అలాంటిది తెలంగాణ వచ్చాక వారి ఇంటి దగ్గరే కొనుగోలు చేస్తున్నామని,నేరుగా ధాన్యం డబ్బులను వారి ఖాతాలలో వేస్తున్నామని తెలిపారు. రైతు నిజాయితీపరుడని, దేశానికి అన్నం పెట్టే వాడని అన్నారు. కళ్యాణలక్ష్మి, రైతుబంధు, రైతుభీమా, పెన్షన్ వంటి పథకాలను అమలు చేయడమే కాకుండా పాలనను చేరువ చేసేందుకు నూతన కలెక్టర్ కార్యాలయాన్ని నిర్మించడం జరిగిందని, మహబూబ్‌నగర్ జిల్లాను అత్యంత అద్భుతంగా తీర్చిదిద్ది అన్ని వృత్తులను కాపాడుతామని మంత్రి వెల్లడించారు. జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ రైతు సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తున్నదని అన్నారు. జిల్లా కలెక్టర్ రవినాయక్ మాట్లాడుతూ రైతు దినోత్సవంలో భాగంగా జిల్లాలోని 86 రైతు వేదికలలో రైతు దినోత్సవం నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు. 2014 కు ముందు, తర్వాత రాష్ట్రంలో, జిల్లాలో ఎన్నో మార్పులు వచ్చాయని, మిషన్ కాకతీయ ద్వారా చెరువుల పూడికతీత తర్వాత మహబూబ్‌నగర్ జిల్లాలో రెండులక్షల 18 ఎకరాల సాగు విస్తీర్ణం ఉండగా ఇప్పుడు 3 లక్షల 15 వేల ఎకరాలకు సాగుపెరిగిందని అన్నారు. రైతుభీమా ద్వారా ప్రతీసీజన్‌లో 5వేల పెట్టుబడి కింద ఇవ్వడం జరుగుతుందని,రైతు చనిపోతే రూ. 5 లక్షల రైతుభీమా ద్వారా ఇస్తున్నామని, 5వేల ఎకరాలకు ఒక క్లస్టర్ ఏర్పాటు చేసి రైతు వేదికలను ఏర్పాటు చేయడం ద్వారా,ఏఓ,ఏఈఓలతో సేవలందిస్తున్నామన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు రాజేశ్వర్‌గౌడ్, రైతుబంధు మండల అధ్యక్షులు దేవేందర్‌రెడ్డి, ఎంపిపి సుధాశ్రీ, వైస్ ఎంపిపి అనిత, రాజేశ్వర్‌గౌడ్, సర్పంచ్ శ్రీకాంత్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు. జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేష్, జిల్లా విద్యాశాఖ అధికారి రవిందర్ తదితరులు మాట్లాడారు.ఈ సందర్భంగా బికినిబాయి అనే లంబాడ మహిళ తెలంగాణ రాష్ట్రప్రభుత్వం వచ్చిన తర్వాత తాము ఎలాంటి ఇబ్బందులు లేకుండా బ్రతుకుతున్నామని తెలిపారు. ఇద్దరు చనిపోయిన రైతుకుటుంబాల సభ్యులు రాధ,నరేష్‌లు మాట్లాడుతూ రైతుభీమా కింద తమకు రూ.5లక్షలు వచ్చిందని,తెలంగాణ ప్రభుత్వ సహకారంతో తాము ఉన్న పొలాన్ని సాగుచేసుకుంటున్నామని, ఎలాంటి ఇబ్బందులు లేవని సమావేశంలో తెలిపారు. అంతకుముందు మంత్రి కోడూరు గ్రామంలో 3 కోట్ల 35 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన కెజిబివి పాఠశాలను ప్రారంభించారు. ప్రధాన రహదారి నుండి కెజిబివి వరకు 10 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్డును ప్రారంభించగా,తెలంగాణ క్రీడాప్రాంగణాన్ని కూడా మంత్రి ప్రారంభించారు. పక్కనే ఉన్న చౌదర్‌పల్లి గ్రామంలో 25 లక్షల రూపాయలతో పునరుద్ధరించిన బిటిరోడ్డును ప్రారంభించారు. అంతేకాక నిర్మాణలో ఉన్న డబుల్ బెడ్‌రూం ఇండ్లను తనిఖీ చేశారు. చౌదర్‌పల్లిలో మాట్లాడుతూ గతంలో 200ల రూపాయల పెన్షన్ ఇచ్చేవారని, ఉదయం 3 గం.లు, రాత్రి మూడు గంటలు మాత్రమే విద్యుత్ ఉండేదని, తాగునీటికి ఇబ్బందులు ఉండేవని, తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత 24 గంటలు ఉచిత విద్యుత్‌తో పాటు, ఇంటింటికి మిషన్ భగీరథ తాగునీరు అందిస్తున్నామని, రైతుబంధు,రైతుభీమా అమలు చేస్తున్నామని నెలనెలా 2 వేల రూపాయల పెన్షన్ ఇస్తున్నామని, ఒక్క కోడూరు గ్రామంలోనే నెలకు 4 లక్షల 64 వేల రూపాయలు పెన్షన్ల కింద ఇస్తున్నామని, గతంలో నెలకు 42 వేల రూపాయలు మాత్రమే పెన్షన్ల రూపేణా ఇచ్చేవారని వెల్లడించారు. గ్రామంలో 47 మంది కళ్యాణలక్ష్మి కింద 47 లక్షల రూపాయలు ఇవ్వడం జరిగిందని, 273 మంది రైతులకు రెండు కోట్లకు పైగా రైతుబంధు ఇచ్చామని, 140 మందికి కెసిఆర్ కిట్ ఇచ్చామని, ఎల్ఓసి 6 లక్షల 12 వేల రూపాయలు ఇచ్చామని, సిసి రోడ్లకు నాలుగు కోట్ల 60 లక్షలు వెచ్చించి నిర్మించామని, మిషన్ కాకతీయ కింద 33 లక్షల 95 వేలతో చెరువులను పునరుద్ధరించామని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



ఎడ్ల బండిపై సమావేశానికి హాజరైన మంత్రి



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్



విద్యార్థులతో పాఠశాలను ప్రారంభిస్తున్న మంత్రి

# ప్రతి దశలో రైతులకు ప్రభుత్వం అండగా నిలుస్తుంది : జిల్లా కలెక్టర్

## పండగ వాతవరణంలో ఘనంగా రైతు దినోత్సవ వేడుకలు

**ఉట్కూర్,జూన్ 03 ప్రభాతవార్త:**మండల పరిధిలోని రైతు దినోత్సవ వేడుకలలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డిలు పాల్గొన్నారు. రైతు సంక్షేమం దిశగా పటిష్ట చర్యలు తీసుకుని ప్రతి దశలో రైతులకు అండగా ప్రభుత్వం నిలుస్తుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు.శనివారం పగిడిమర్రి క్లస్టర్ పరిధిలో రాష్ట్రఅవతరణ దశాబ్దిఉత్సవాలలో భాగంగా రైతు వేదికలో నిర్వహించిన రైతు దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, స్థానిక ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డితో కలిసి ఉత్సవాలలో పాల్గొన్నారు. ఈసందర్భంగా పగిడిమర్రి రైతు వేదిక, పల్లె దవాఖాన, ఆయుష్మాన్ భారత్ వెల్నెస్ సెంటర్‌ను ప్రారంభించారు. రైతు దినోత్సవం సందర్భంగా రైతు సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలను, సాధించిన ప్రగతిని వివరిస్తూ వ్యవసాయ విస్తరణ అధికారి ప్రభుత్వం అందించిన సందేశాన్ని రైతులకు చదివి వినిపించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత 9 సంవత్సరాలుగా రైతుల అభ్యున్నతి కోసం చేపట్టిన కార్యక్రమాలు, అమలు చేసిన పథకాలు, దానివల్ల కలిగిన లబ్ధిని రైతులకు గుర్తు చేస్తూ, భవిష్యత్తులో ఆయిల్‌పామ్ పార్కు కోసం ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడిలను వివరించేందుకు రైతులతో సమావేశం ఏర్పాటు చేశామని అన్నారు. రైతు సంక్షేమం దిశగా ప్రభుత్వం రైతుబంధు, రైతుభీమా, 24 గంటల ఉచిత నాణ్యమైన విద్యుత్, వ్యవసాయ యాంత్రీకరణ, సకాలంలో ఎరువులు,విత్తనాల పంపిణీ, చెరువుల పునరుద్దరణ, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం వంటి అనేక కార్యక్రమాలను అమలు చేసిందని అన్నారు. మార్చి చివరి నాటికి యాసంగి కోతలు జరిపేలా ప్రణాళిక తయారు చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామ గ్రామాన దశాబ్ది ఉత్సవాలు జరుగుతున్నాయని ఇందులో భాగంగా పగిడిమర్రి క్లస్టర్ పరిధిలోని వల్లంపల్లి, వెంకటాపూర్, పల్లెకుంట గ్రామాల క్లస్టర్ పగిడిమర్రి రైతు వేదికలో జరుగుతున్నాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు ఆధ్వర్యంలో వ్యవసాయాన్ని పండగలా చేస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి స్వయంగా రైతుబిడ్డ అయినందున మక్తల్‌పై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ ఏర్పడ్డాక మొదటి ఎమ్మెల్యేగా తాను ఉన్నందున ముఖ్యమంత్రి మెచ్చుకున్నారని తెలిపారు. జిల్లాలో మూడు మున్సిపాలిటీలు తీసుకువచ్చామని అన్నారు. అలాగే మోడల్ స్కూల్ ఏర్పాటు చేశామని అన్నారు. మక్తల్‌లో మూడు వేల ఇళ్లు వచ్చాయని 150 పడకల ఆసుపత్రిని మంజూరు చేశారని తెలిపారు. ఉట్కూర్‌కి పాలమూరు, రంగారెడ్డి ప్రాజెక్టు నుండి నీళ్లు తీసుకువస్తాం, పగిడిమర్రిలో 4650 రైతులు పంట పండిస్తున్నారు. మనఊరు మనబడి క్రింద అభివృద్ధి పనులు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి కృష్ణమచారి, జిల్లా వైద్యశాఖ అధికారి డా. రామ్‌మోహన్‌రావు, మండల వ్యవసాయ అధికారి గణేష్‌రెడ్డి, ఎంపిడిఓ కతలప్ప, జడ్పీటిసి అశోక్‌కుమార్‌గౌడ్, ఎంపిపి ఎల్కోటి లక్ష్మి, రైతుబంధు సమితి మండల అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి, పిఎసిఎస్ ఛైర్మన్ బాల్‌రెడ్డి, సర్పంచ్ సులోచనమ్మలు, వ్యవసాయ విస్తరణ అధికారి, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.



ఆయుష్మాన్ భారత్ వెల్నెస్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

# మళ్లీ వచ్చేది రైతు రాజ్యమే..!

**వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు**

**దేశానికి అన్నంపెట్టే స్థాయికి తెలంగాణ.. పనిచేసే ప్రభుత్వానికి మద్దతుగా నిలవండి**

**దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నసరుల్లాబాద్‌లో రైతు సంబరాల్లో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి**

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, జూన్ 03 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన గత తొమ్మిది ఏళ్లలో వ్యవసాయం రంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని, కెసిఆర్ ముందు చూపుతో రైతు సంక్షేమ రాజ్యంగా తెలంగాణ విరాజిల్లుతున్నదని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జడ్చర్ల మండల పరిధిలోని నసరుల్లాబాద్ గ్రామంలో నిర్వహించిన రైతు సంబరాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ ఆలోచనలతో రూపుదిద్దుకున్న రైతుబంధు, రైతుభీమా, రైతు వేదికలు, రైతుబంధు సమితిలు అనేక సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, పంట కొనుగోలు కేంద్రాలు, వ్యవసాయానికి 24 గంటల ఉచిత కరెంటు లాంటి ఎన్నో అనేక రైతు సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. దీంతో రాష్ట్రంలో వ్యవసాయం స్వరూపమే సమూలంగా మారిపోయిందన్నారు. ప్రభుత్వం చేపట్టిన చర్యల వల్ల రైతుల ఆత్మహత్యలు గణనీయంగా తగ్గాయి. ఇవాళ దేశానికే అన్నంపెట్టే స్థాయికి తెలంగాణ ఎదిగిందని అన్నారు. తెలంగాణలో విజయవంతమైన వ్యవసాయ విధానాన్ని దేశవ్యాప్తంగా అమలు చేయటం ద్వారా అద్భుత ఫలితాలు సాధించగలమని కెసిఆర్ భావిస్తున్నారని, అందుకే అబ్‌కి బార్ కిసాన్ సర్కార్ అనే నినాదంతో ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. తెలంగాణ రాక ముందు రైతుల పరిస్థితి ఎట్లుండే ఇప్పుడు ఎలా ఉంది అని ప్రజలు చర్చించుకోవాలని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లకు సంబంధించిన రూ. 1180 కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు.పనిచేసే ప్రభుత్వాన్ని ప్రజలు గుర్తించి వారికి మద్దతుగా నిలవాలని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కోరారు. ఇంతకుముందు గ్రామంలో ఎద్దులబండ్లతో ర్యాలీ నిర్వహించారు.కార్యక్రమంలో జడ్పీ వైస్ ఛైర్మన్ కోడుగల్ యాదయ్య,మున్సిపల్‌ఛైర్‌పర్సన్ దోరెపల్లి లక్ష్మీరవిందర్,సర్పంచ్‌లసంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి ప్రణీల్‌చందర్, అదనపు కలెక్టర్ సీతారామరావు, స్పెషల్ కలెక్టర్ పద్మశ్రీ, తహ సిల్దార్ లక్ష్మినారాయణ, కౌన్సిలర్లు, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



ఎద్దుల బండ్ల ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే

**డా.వి.రాంరెడ్డి, భారతి దంపతులను సన్మానించిన ఎమ్మెల్యే**

జడ్చర్లలో ప్రభుత్వ వైద్యుడిగా ఎన్నో ఏండ్లు సేవలందించిన డా.వి. రాంరెడ్డి, భారతి దంపతుల స్వర్ణోత్సవ వేడుక సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి వారికి శుభాకాంక్షలు తెలిపారు. జడ్చర్లలోని చంద్ర గార్డెన్‌లో జడ్చర్ల డాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 50వ వార్షికోత్సవ వేడుక సందర్భంగా పౌర సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

# వలసలను అరికట్టి రైతుల జీవితాల్లో వెలుగులు నింపాం..

- ఉమ్మడి రాష్ట్రంలో సాధించలేని విజయాలు 9 ఏళ్లలో సాధించాం
- వ్యవసాయ రంగంలో దేశానికే ఆదర్శంగా నిలిచిన తెలంగాణ రాష్ట్రం
- రైతు దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి
- వనపర్తి నాగవరం రైతు వేదికలో ఘనంగా రైతు సంబరాలు

**వనపర్తి ప్రతినిధి,జూన్3,ప్రభాతవార్త:** వలసలను అరికట్టి, రైతుల జీవితాల్లో వెలుగులు నింపి, రైతే రాజుగా నేడు గ్రామ గ్రామాన రైతులు రైతు దినోత్సవాన్ని ఆనంద ఉత్సాహాలతో సంబరాలు చేసుకుంటున్నారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. శనివారం నాగవరం సమీపంలోని రైతు వేదికలో రైతు దినోత్సవం వేడుకలకు మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి జిల్లా పరిషత్ ఛైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్, రాష్ట్ర గిడ్డంగుల ఛైర్మన్ సాయిచందు , రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ విజయ్ కుమార్, రైతు వేదికల అబ్జర్వర్ జ్యోతిర్మయి, వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు రమేష్ గౌడ్, వైస్ ఛైర్మన్ శ్రీధర్ గౌడ్, గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు లక్ష్మయ్య, మున్సిపల్ ఛైర్మన్ గట్టు యాదవ్, వైస్ ఛైర్మన్ వాకిటి శ్రీధర్, జిల్లా గొర్ల, కాపర్ల సంఘం అధ్యక్షులు అధ్యక్షులు కురుమూర్తి యాదవ్, జిల్లా వ్యవసాయ అధికారి సుధాకర్,ఉద్యానశాఖ అధికారి సురేష్, నాగవరం, రాజ నగరం పీఏసీఎస్ ఛైర్మన్‌లు మధుసూదన్‌రెడ్డి, రఘువర్ధ న్‌రెడ్డి, రైతుబంధు మండల కోఆర్డినేటర్ నరసింహులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు భరత్‌భూషణ్,శైల,విజ్ఞానకేంద్రం శాస్త్రవేత్త నరసింహారెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. అంతకుముందు ట్రాన్స్ ఫోర్టు కార్యాలయం నుండి నాగవరం రైతు వేదిక వరకు జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్‌తో కలిసి ఎడ్ల బండిపై ర్యాలీగా రావ డం సంతోషాన్ని కలిగిస్తున్నదని మంత్రి సంతోషం వ్య క్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా రైతు దినోత్సవ వేడుకలను గ్రామ గ్రామాన ఆనందంగా నిర్వహించుకుంటున్నారని మంత్రి సంతోషం వ్యక్తం చేశారు. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు సాధించలేని ఫలితాలను గత 9 సం.లలో వ్యవసాయ రంగంతో పాటు వివిధ రంగాలలో ఎంతో అభివృద్ధి సాధించామని మంత్రి అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో వలసలు ఎక్కువగా ఉండేవని, ప్రస్తుత తెలంగాణలో ఎటు చూసినా పచ్చని పంట పొలాలతో, చెరువులు,కుంటలు, ప్రాజెక్టులు నీళ్లతో కళకళలాడుతున్నాయని మంత్రి అన్నారు. వ్యవసాయ రంగంలో దేశానికే తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలుస్తున్నదని మంత్రి హర్షం వ్యక్తం చేశారు.ప్రభుత్వం రైతులకు నాణ్యమైన విత్తనాలను పంపిణీ చేస్తున్నదని, ఎక్కువ రసాయనాలు వినియోగించకుండా శాస్త్రవేత్తలు సూచించిన విధంగా పంటలు సాగు చేసినట్లయితే అధిక దిగుబడితో పాటు లాభసాటిగా ఉంటుందని మంత్రి తెలిపారు. రైతులు పశు సంపదను, మత్స్య సంపదను అభివృద్ధి చేయాలని, పాడి పరిశ్రమను అభివృద్ధి చేయాలని మంత్రి ఆదేశించారు. రాబోయే కాలానికి మనం మంచి సారవంతమైన భూమిని అందించాలని, ఇందుకు మనం ఇప్పుడే సరైన భూ సంరక్షణ బాధ్యతలు తీసుకోవాలని మంత్రి అన్నారు. రైతు దినోత్సవం వేడుకలను విజయవంతం చేసినందుకు మంత్రి అభినందనలు తెలిపారు. జిల్లా పరిషత్ ఛైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి మాట్లాడుతూ... గ్రామాలలో ఎక్కడ చూసినా రైతులు ఎంతో ఆనందంగా సంబరాలు నిర్వహించుకుంటున్నారని ఆయన అన్నారు. ఒకప్పుడు రైతు ఆత్మహత్యలు ఉండేవని, ప్రస్తుతం ప్రభుత్వ పథకాల ద్వారా రైతులు వ్యవసాయ సాగు సంతోషంగా చేస్తున్నారని ఆయన అన్నారు. రైతుల ముఖాల్లో ఆనందం కనిపిస్తున్నదని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మాట్లాడుతూ... వ్యవసాయ రంగంలో సాంకేతికతను పెంపొందించేందుకే రైతు వేదికలను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు. రైతులు తమ సమస్యలను రైతు వేదికలలో చర్చించుకుని, శాస్త్రవేత్తల తగు సలహాలు, సూచనలు పొందుటకు రైతులకు ఈ వేదిక ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని ఆయన అన్నారు. జిల్లాలో 1,64,479 మంది రైతులకు రైతుబంధు పథకం ద్వారా 1,602 కోట్ల రెండు లక్షల మొత్తాన్ని రైతుఖాతాలలో జమ చేయడం జరిగిందని కలెక్టర్ వివరించారు. ఇప్పటి వరకు మరణించిన రైతు వారసులకు రైతుబీమా పథకం ద్వారా 2743 మంది రైతులకు రూ.137కోట్ల 15లక్షల మొత్తాన్ని రైతు బీమాగా చెల్లించడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర గిడ్డంగుల ఛైర్మన్ సాయిచందు మాట్లాడుతూ... గిరిజన తండాలలో, మారుమూల పల్లెల్లో - మిగతా4లో..



రైతు సంబరాలలో ఎద్దుల బండిపై వెళ్తున్న మంత్రి, కలెక్టర్



రైతు వేదికకు ర్యాలీగా బయలుదేరిన ప్రజలు, రైతులు



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి

## ఘనంగా బొడ్రాయి ప్రతిష్ఠాపన..

**- పాల్గొన్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి**



బొడ్రాయి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



బొడ్రాయి ఉత్సవాల్లో పాల్గొన్న అభిమన్యురెడ్డి

**మహబూబ్‌నగరన్ ప్రతినిధి, జూన్3, ప్రభాతవార్త :** రాజాపూర్ మండలంలో ఖానాపూర్ గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ఠాతపన ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఊరంతా కలిసి ఉదయం నుంచి ప్రతి ఇంటి బొడ్రాయికి నీళ్లు పోసి మొక్కలు చెల్లించుకున్నారు. బొడ్రాయి ఉత్సవాలకు వివిధ గ్రామాల చుట్టూ వచ్చిన బంధువులతో గ్రామమంతా కళకళలాడింది. ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఉత్సవాల్లో పాల్గొని బొడ్రాయికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పర్యటించారు. అందరినీ ఆ ప్యాయంగా పలుకరిస్తూ ముచ్చటిస్తూ యోగక్షేమాలు తెలుసుకున్నారు. అనంతరం రాజాపూర్ మండలం ఈద్గానిపల్లి గ్రామ మాజీ సర్పంచ్,ఏఎంసీ డైరెక్టర్ గోర కృష్ణయ్య గౌడ్ తండ్రి గోర రాములు గౌడ్ మృతి అత్యంత బాధాకరమని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. శనివారం ఈద్గానిపల్లి చేరుకొని రాములు పార్థీవదేహానికి నివాళులర్పించారు.అదేవిధంగా ఖానాపూర్‌లో బొడ్రాయి ప్రతిష్ఠ ఉత్సవాలకు బీఆర్ఎస్ యువనేత, ఎంపీ టీసీ చించోడ్ అభిమన్యు రెడ్డి యువకులు, నాయకులతో కలిసి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. గ్రామస్తులంగా ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకున్నారు. అలాగే కోట మైసమ్మ అమ్మవారిని పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ముడా డైరెక్టర్ శ్రీశైలం యాదవ్, నాయకులు నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని బీజేవైఎం డిమాండ్...



**అచ్చంపేట, జూన్ 03 ప్రభాతవార్త:**తెలంగాణ ఉద్యమంలో అసువులు బాసిన అమరుల కుటుంబాలను ఆదుకోవాలని, 2014లో సీఎం కేసీఆర్ ప్రకటించిన రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా పూర్తి స్థాయిలో అందించాలని డిమాండ్ చేస్తూ అచ్చంపేట ఆర్డీఓ కార్యాలయ ఏఓ కృష్ణయ్య బీజేవైఎం నాయకులు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్న వేల ఉద్యమ కారులను, అమరుల కుటుంబాలను విస్మరించడం బాధకరమని, అసెంబ్లీ కేంద్రంగా సీఎం హోదాలో కేసీఆర్ అమరుల కుటుంబాలకు ప్రకటించిన రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా కేవలం 630 మందికి అందించారని పేర్కొన్నారు. అమరుల కుటుంబాలు అందరికి ఎక్స్‌గ్రేషియా చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వినతి పత్రం అందించిన వారిలో నాయకులు చందులాల్‌చౌహన్, శివచంద్ర, అచల్‌రెడ్డి, శరత్ రాథోడ్, కార్తీక్‌రెడ్డి, శివాజీ, నరేష్, సైదా తదితరులు ఉన్నారు.

## సీసీ రోడ్డు పనులకు భూమి పూజ..



**అచ్చంపేట, జూన్ 03 ప్రభాతవార్త:**పదర మండల పరిధిలోని ఉడిమిళ్ల గ్రామంలో ప్రభుత్వవిఫ్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజుచే మంజూరైన రూ.90 లక్షల నిధులతో గ్రామంలో చేపట్ట నున్న సీసీ రోడ్డు పనులను శనివారం గ్రామ సర్పంచ్ శారద భాస్కర్‌లతో కలిసి జెడ్పీటీసీ రాంబా బునాయక్ ముఖ్య అతిథిగా హజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులను నాణ్యతగా చేపట్టి త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.ఎమ్మెల్యేచే మరిన్ని నిధులు మంజూరుచేయించుకొని గ్రామాన్ని అభివృద్ధి పర్చుకుందామన్నారు.కార్యక్రమంలో మద్దిమడుగు ఆలయకమిటీ చైర్మన్ విష్ణుమూర్తి,గ్రామ ఉపసర్పంచ్ వెంకటలక్ష్మి శివ,కోఆప్షన్ సభ్యులు ఎండీ.రఫి,మార్కెట్‌డైరెక్టర్ నల్గొండ కృష్ణయ్య,బీఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు జి.రాజు తదితరులు ఉన్నారు.

## పార్టీ కార్యకర్త కుటుంబానికి అండగా ఎమ్మెల్యే



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్ 03 ప్రభాతవార్త:**బీఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలే ప్రాణమని, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. తాడూర్ మండలంలోని చర్ల ఇటిక్యాల గ్రామానికి చెందిన గంగారం బాబుగౌడ్ ఇటీవల మృతి చెందాడు. బాబుగౌడ్ గతంలో బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం తీసుకోవడంతో కుటుంబానికి మంజూరైన రూ.2లక్షల ప్రమాద భీమా చెక్కును ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి శనివారం క్యాంప్ కార్యాలయంలో బాబుగౌడ్ భార్య బాలమణికి అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీల మనుగడ పార్టీ కార్యకర్తల మీద ఆధార పడి ఉంటుందని, ఈ విషయం తెలిసిన సీఎం కేసీఆర్ పార్టీ కార్యకర్తలకు ఏ పార్టీలకు లేని విధంగా భీమా సదుపాయం కల్పించారన్నారు. వారి ప్రీమియంను కూడా పార్టీ చెల్లించే విధంగా ఏర్పాట్లు చేశారన్నారు. పార్టీ కోసం పనిచేసే వారికి బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడు అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పేదల అభివృద్ధికి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను చేపట్టి అమలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## అభాగ్యులకు అండ... సీఎం రిలీఫ్ ఫండ్:ఎమ్మెల్యే



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్ 03 ప్రభాతవార్త:**బడుగు, బలహీన వర్గాల ప్రజలు అనారోగ్యంతో, ప్రమాదవశాత్తు ప్రమాదానికి గురై వైద్యం చేయించుకోలేని నిస్సాహాయ స్థితిలో ఉండి ప్రాణాలు కోల్పోతున్న వారిని బ్రతికించాలనే ఆలోచనలతో రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు సీఎం రిలీఫ్ ఫండ్ పథకాన్ని ప్రవేశ పెట్టి అభాగ్యులకు అండగా నిలుస్తున్నారని ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా బిజినపల్లి మండలంలోని వట్టెం గ్రామానికి చెందిన అన్వేష్‌రెడ్డి గత కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. మెరుగైన వైద్య సేవలు చేయించుకోవడానికి ఆర్థిక ఇబ్బందుల దృష్ట్యా ఎమ్మెల్యేకు స్థానికులు విషయాన్ని వివరించడంతో స్పందించిన ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి రూ.1లక్ష ఎల్‌ఓసీని మంజూరు చేయించి శనివారం బాధిత కుటుంబ సభ్యులకు అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు తదితరులు ఉన్నారు.

## గ్రామాభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తా...

**-ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి**



**కల్వకుర్తి,జూన్ 03, ప్రభాతవార్త:**విద్య, వైద్యం, ఉపాధి అనే నినాదంతో ముందుకు సాగుతున్నానని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి పేర్కొన్నారు. ఫౌండేషన్ ద్వారా కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని ఆయన తెలిపారు. శనివారం కల్వకుర్తి మండలం తుర్కలపల్లి గ్రామంలో మార్నింగ్ వాక్ కార్యక్రమంలో భాగంగా పర్యటించారు. కాలనీల్లో పర్యటించి కాలనీ వాసులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా అనారోగ్యంతో బాధపడుతున్న పలువురిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని వైద్య పరంగా సహాయ సహకారాలు అందిస్తానని భరోసా కల్పించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వీరపాకుల బాలయ్య, మాజీ ఉప సర్పంచ్ విజేందర్‌రెడ్డి, వెంకటయ్యగౌడ్, శ్మశ్రుర్‌రెడ్డి, నాయకులు అన్వర్ పాషా, శివప్రసాద్, వెంకటయ్య, పర్వతాలు, బన్నె బక్కయ్య, భీమయ్య, హుసేన్, నరసింహ, ఫౌండేషన్ సభ్యులు తదితరులు ఉన్నారు.

# దేశానికే అన్నపూర్ణగా మన తెలంగాణ రాష్ట్రం:ఎమ్మెల్యే మర్రి



రైతు వేదిక వద్దకు ఎడ్లబండిపై వస్తున్న ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి



ఎమ్మెల్యే మర్రిని సన్మానించి పుష్పగుచ్ఛం అందజేస్తున్న మహిళా రైతు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్ 03 ప్రభాతవార్త:**దేశానికే అన్నపూర్ణగా మన తెలంగాణ రాష్ట్రం నిలిచిందని ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా రైతు దినోత్సవ కార్యక్రమంలో భాగంగా నాగర్‌కర్నూల్ మండలంలోని నల్లవెల్లి, తిమ్మాజిపేట గ్రామాల్లోని రైతు వేదికల్లో నిర్వహించిన రైతు సంబురాల్లో ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి పాల్గొన్నారు. సంబురాలకు హజరైన ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డికి గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఎడ్ల బండ్లతో ర్యాలీగా రైతు వేదిక వస్తున్న తరుణంలో ఎమ్మెల్యే ఎడ్ల బండ్ల ర్యాలీలో పాల్గొని రైతు వేదిక వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో వ్యవసాయం దండుగ అయితే... నేడు తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయం ఒక పండుగ అయ్యిందని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ ప్రభుత్వం 9ఏళ్లలో కోటి ఎకరాలకు సాగునీరు అందించి దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. రైతన్నకు పెట్టుబడి క్రింద రూ.10వేల ఆర్థిక సహయం ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని ఆయన పేర్కొన్నారు. రైతుబంధు, రైతు భీమా అందిస్తున్న రైతు నేస్తం తెలంగాణ సర్కార్ అని ఆయన గుర్తు చేశారు. మిషన్ కాకతీయతో చెరువులకు పునర్జీవం, వ్యవసాయాధికారుల నియామకం, నకిలీ విత్తనాల అరికట్టడం, రైతు వేధికల నిర్మాణం, ప్రాథమిక సహకార సంఘాల బలోపేతం చేసిందన్నారు. నాడు రైతులు అప్పుల బాధలతో ఆత్మహత్యలు చేసుకుంటే, నేడు పాడి పంటలతో రైతులు సుఖ సంతోషాలతో జీవిస్తున్నారని, దేశంలో రైతు అంత గొప్పవారు మరెవ్వరు లేరన్నారు. కేఎల్ఐ ప్రాజెక్టుతో నాగర్‌కర్నూల్ భీడు భూములను సస్యశ్యామలం చేసిన మహనీయుడు సీఎం కేసీఆర్ అని పేర్కొన్నారు. అనంతరం రైతు వేధికల వద్ద ఏర్పాటు చేసిన సామూహిక భోజన కార్యక్రమంలో పాల్గొని రైతులకు భోజనం వడ్డించారు.నల్లవెల్లి రైతు వేధికలో మహిళా రైతులు ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డిని శాలువాలతో సన్మానించి పుష్పగుచ్ఛం అందించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# యూనివర్సిటీ అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలి..

**- పీయూలో అధ్యాపనకుల నిరసన**




పీయూలో మానవహారం నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులు

**మహబూబ్‌నగరన్ ప్రతినిధి,జూన్3,ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర అవతరణ, దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్న సందర్భంగా రాష్ట్రంలోని 12 యూనివర్సిటీల్లో పని చేస్తున్న 1335 మంది కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లను, అధ్యాపకులను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేస్తూ పాలమూరు యూనివర్సిటీ అధ్యాపకులు (పుటా) మానవహారాన్ని నిర్వహించారు. నాటి తెలంగాణ ఉద్యమంలో యూనివర్సిటీలు ముందు వరుసలో నిలబడ్డాయని, ఉద్యమకారులను తీర్చిదిద్దిన అధ్యాపకుల బతుకులు మాత్రం భారంగా మిగిలిపోవడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు 25 రోజులుగా 12 యూనివర్సిటీల్లో అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని ఏకైక డిమాండ్‌తో నిరసన తెలుపుతున్నారని, ఇందులో భాగంగా పాలమూరు విశ్వవిద్యాలయంలో 80 అధ్యాపకులు మాన వహారాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పుటా అధ్యక్షుడు డా.వంగరి భూమయ్య మాట్లాడుతూ ఇటీవల డిగ్రీ,ఇంటర్, పాలిటెక్నిక్ కళాశాల అధ్యాపకులను రెగ్యులరైజ్ చేసిన మాదిరిగానే యూనివర్సిటీ అధ్యాపకులను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. నిరసనలో అధ్యాపకులు రవికుమార్, పర్వతాలు, అర్జున్‌కుమార్, నరేశ్, సోమేశ్,చెన్నయ్య, విజయ్ భాస్కర్,జావేద్, వెంకటేశ్,రవికాం త్, సుదర్శన్,వేణు,సోమేశ్, నాగరాజు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలి...



బడిబాట కార్యక్రమంలో ఉపాధ్యాయులతో డీఈఓ గోవిందరాజులు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్ 03 ప్రభాతవార్త:**ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని డీఈఓ గోవిందరాజులు పేర్కొన్నారు. ప్రతి రోజు ఉదయం 7 గంటల నుంచి 11 గంటల వరకు ఇంటింటికి ఉపాధ్యాయులు వెళ్లి మన ఊరు - మన బడి ఇంగ్లీష్ మీడియంపై అవగాహన కల్పిస్తూ ప్రజా ప్రతినిధుల సహకారంతో బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డీఈఓ గోవిందరాజులు సూచించారు. శనివారం బడిబాట కార్యక్రమంలో భాగంగా తిమ్మాజిపేట మండలంలోని మరికల్, ఇప్పలపల్లి, తిమ్మాజిపేట, గుమ్మకొండతో పాటు వివిధ గ్రామాల్లో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మొదటి రోజు నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో డీఈఓ గోవిందరాజులు పాల్గొన్నారు. ఆయా గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో ఉన్న విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు చేసే విద్యార్థుల వివరాలను సేకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడూ బంగారు తెలంగాణ నిర్మాణమే లక్ష్యంగా అడుగులేస్తున్న తెలంగాణ ప్రభుత్వం నానటికి పెరుగుతున్న సాంకేతికతను అందిపుచ్చుకుంటూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతం చేసే దిశగా ముందుకు సాగుతుందన్నారు. ఇదే క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు బడిబాటకు శ్రీకారం చుట్టిందన్నారు. ప్రైవేటులోని వ్యతిరేకపరమైన అంశాలను ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులకు వివరిస్తూ బడిబాటను విజయవంతంగా నిర్వహించాలని డీఈఓ ఆదేశించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీనివాసులు, ఉపాధ్యాయులు, గ్రామాల సర్పంచ్‌లు, సీఆర్పీలు తదితరులు ఉన్నారు.

# తెలంగాణ ఉద్యమ కారులకు ఘన సన్మానం...

**- ఉద్యమ కారులకు అండగా ఉంటాం...**



సన్మాన సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

**కల్వకుర్తి, జూన్ 03, ప్రభాతవార్త:**కల్వకుర్తి పట్టణంలో తెలంగాణ దశాబ్ధి ఉత్సవాలను పురస్కరించుకొని తెలంగాణ కోసం నిర్విరామంగా పోరాటం కొనసాగించిన తెలంగాణ ఉద్యమకారులను కల్వకుర్తి బీఆర్ఎస్ సీనియర్ నేత ఆనంద్‌కుమార్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, జెడ్పీవైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్ ముఖ్య అతిథులు హాజరయ్యారు. తెలంగాణ కోసం ఉద్యమించిన ఉద్యమకారులు కానుగుల జంగయ్య, సదానందంగౌడ్, మబ్బు సాయన్న, గోపాల్, దేవీలాల్‌చౌహన్, ఎల్లయ్యగౌడ్, సుధాకర్, రామకృష్ణగౌడ్, పరమేష్, కర్నాటి భాస్కర్, బొద్దుపల్లి శంకర్, గుర్వయ్యగౌడ్, వెంకటయ్య, యాదయ్యలతో పాటు మరో 60 మంది ఉద్యమ కారులను శాలువాలతో సన్మానించి మెమెంటోలను బహుకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్వకుర్తి ప్రాంతంలో 175 రోజులు రిలే నిరాహార దీక్షలు కొనసాగిస్తూ ధూమ్ దాం, ఆటపాటలతో ఉద్యమాన్ని సబ్బండ వర్గాల సహకారంతో చక్కగా కొనసాగించారన్నారు. ఇటీవల మృతి చెందిన తెలంగాణ ఉద్యమ కారుడు నాగయ్య మృతి చెందడంతో ఆయన కుటుంబానికి రూ.20వేల ఆర్థిక సహాయం అందించారు. ఉద్యమ కారులు ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, జెడ్పీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్, సీనియర్ నేత బృంగి ఆనంద్ కుమార్‌లను సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుదర్శన్‌రెడ్డి, సిల్వర్ జూబ్లీ క్లబ్ అధ్యక్షులు చింతల వెంకటరమణారెడ్డి, జిల్లెల్ల మాజీ సర్పంచ్ రాములు, నాయకులు సంజీవ్‌యాదవ్, లక్ష్మారెడ్డి, కౌన్సిలర్లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

# కబీర్‌దాస్ ప్రవచనాలు నేటి తరానికి అవసరం..

**- సీనియర్ సహాయ ఆచార్యులు డా.సదాశివయ్య - డా.బీఆర్ఆర్ డిగ్రీ కళాశాలలో కబీర్‌దాస్ జయంతి**



కబీర్‌దాస్ జయంతిలో పాల్గొన్న కళాశాల అధ్యాపక బృందం

**మహబూబ్‌నగరన్ ప్రతినిధి, జూన్3, ప్రభాతవార్త :** జడ్చర్ల మున్సిపాలిటీ కేంద్రంలోని డా.బీఆర్ఆర్ ప్రభుత్వం డిగ్రీ కళాశాలలో శనివారం హిందీ విభాగం ఆధ్వర్యంలో సంత్ కబీర్‌దాస్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సహాయ ఆచార్యులు డా.సదాశివయ్య కబీర్‌దాస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కబీర్‌దాస్ లాంటి సంఘసంస్కర్తలను స్మరించుకోవడం వారి బాటను అనుసరించడం నేటి తరానికి చాలా అవసరమని, ఆయన ప్రవచించిన బోధనలు సామాజిక స్పృహను కల్గిస్తాయన్నారు. కార్యక్రమా నిర్వాహకులు డా.నర్సింహారావు, కల్యాణి,హిందీ సహాయ ఆచార్యులు ఈ సందర్భంగా మాట్లాడుతూ మధ్యయుగంలో సాంస్కృతిక పునరుజ్జీవనంలో కబీర్ పాత్ర ప్రముఖమైనదన్నారు. అతను రాసిన ఖబీజక్ గ్రంథం భారతీయ ఆధ్యాత్మిక చింతనను సరళంగా వివరిస్తుందన్నారు. అర్థశాస్త్ర సహాయ ఆచార్యులు నాగరాజు కబీర్‌దాస్ జీవిత ముఖ్య ఘట్టాలను వివరించారు. కార్యక్రమంలో పర్యవేక్షకులు రవి, అధ్యాపకులు విక్రమ్, లత, రజని, మాధవీలత, ప్రతాప్,కళాశాల సిబ్బంది శ్రీనివాసులు, సుధీర్‌రెడ్డి, ఖాజాపాషా, శేఖర్, తిమ్మప్ప, లక్ష్మారెడ్డి, చిన్నమ్మ, సుస్మిత పాల్గొన్నారు.

# నిడుగుర్తిలో ప్రారంభమైన బడిబాట



బడిబాటను ప్రారంభిస్తున్న దృశ్యం

**ఊట్కూర్, జూన్ 03 ప్రభాతవార్త :** రాష్ట్ర విద్యాశాఖ ఆదేశానుసారం నిడుగుర్తి గ్రామంలో బడిబాట కార్యక్రమం విజయవంతంగా కొనసాగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పాఠశాలలో అందిస్తున్న బోధన విధానం, విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలు, మన ఊరు మనబడి ద్వారా పాఠశాలలో వచ్చిన ఆధునిక ఆహ్లాదకర మార్పుల గురించి తల్లిదండ్రులకు వివరంగా తెలియజేసి తమ పిల్లలను తప్పనిసరిగా ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని చెప్పారు. అనుభవం లేని పైపై హంగులు చూసి ప్రైవేట్ పాఠశాలలకు విద్యార్థులను పంపించి మోసపోవద్దని అన్ని అర్హతలు యోగ్యత అనుభవం కలిగిన ఉపాధ్యాయులు ఉన్న ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని కోరడం జరిగింది. మొదటి రోజున 8 మంది విద్యార్థులు పాఠశాలలో చేరడం పట్ల సంతోషం వ్యక్తం చేయడం జరిగింది. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి, సిఆర్‌పి భీమయ్య,ఉపాధ్యాయులు సునిత, వెంకటప్ప, సుజాత, సలాం, లియాఖత్, ఆంజనేయులు, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## రైలు ప్రమాద మృతులకు ఘన నివాళులు...



**అచ్చంపేట,జూన్ 03 ప్రభాతవార్త:**ఒడిస్సా రాష్ట్రంలో రైలు ప్రమాద దుర్ఘటనలో 200కు పైగా మృతి చెందడం బాధకరమని బీజేపీ నియోజకవర్గ నాయకులు దేవినేని సతీష్ మాదిగ పేర్కొ న్నారు. బీజేపీ పార్టీ జాతీయ అధ్యక్షులు జెపీ నడ్డా ఇచ్చిన పి లుపులో భాగంగా శనివారం అమ్రాబాద్ మండలం కుమ్మరోనిపల్లి గ్రామంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బీజేపీ నియోజకవర్గ నాయకులు దేవినేని సతీష్‌మాదిగ ఆధ్వర్యంలో మృతులకు ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు నీలం రవి, గోళి రాజు, కొయ్యల మల్లేష్, రాముయాదవ్, మహేష్‌యాదవ్, అమర్, బాలరాజు యాదవ్, సత్తయ్యయాదవ్ తదితరులు ఉన్నారు.

## బీఆర్ఎస్ హయాంలోనే గ్రామాలాభివృద్ధి....

**అచ్చంపేట, జూన్ 03 ప్రభాతవార్త:**బీఆర్ఎస్ పార్టీ హయాంలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రుక్మారెడ్డి, ప్రతాప్‌రెడ్డిలు పేర్కొన్నారు. బల్మూర్ మండలం గోదల్ గ్రామంలో శనివారం ప్రభుత్వ విఫ్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు నిధులచే మంజూరైన రూ.56 లక్షలతో సీసీ రోడ్డు పనులను బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రుక్మారెడ్డి, ప్రతాప్‌రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు మొహమ్మద్ ఖాద్రీ, భూషన్, అంకులయ్యా, లక్ష్మయ్య, మొహమ్మద్, మొస్తాక్, సోమలింగం, ఎర్రన్న, పార్వతయ్య, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## యువత క్రీడల పట్ల ఆసక్తి కనబర్చాలి...

**-ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి**



**కల్వకుర్తి, జూన్ 03, ప్రభాతవార్త:**క్రీడలు యువకుల్లో స్నేహభావంతో పాటు పోటీ తత్వాన్ని పెం పొందిస్తాయ ని ఐక్యత ఫౌండేష న్ చైర్మన్,ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి పేర్కొన్నారు. కల్వకుర్తి మండలం లింగసానిపల్లి గ్రామంలో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎల్‌పీఎల్ క్రికెట్ టోర్నమెంట్‌కు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హజరై క్రీడా కారులను పరిచయం చేసుకొని పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో సోదరభావం పెంపొందుతుందని, ఓడిన వారు నిరాశ చెందకుండా మల్లి గెలుపు కోసం శ్రమించాలని, చదువుతో పాటు క్రీడల్లో ప్రావీణ్యం పొందాలని సూచించారు. అనంతరం క్రీడాకారులు రాఘవేందర్‌రెడ్డిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో క్రీడాకారులు, నిర్వాహకులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## దేవరకద్ర వ్యవసాయ మార్కెట్‌ధరలు

**దేవరకద్ర,జూన్ 03 ప్రభాతవార్త:** దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ యార్డుకు శనివారం 54 కింటాళ్ళ సోన ధాన్యాన్ని రైతులు విక్రయానికి తీసుకవచ్చారు. అయితే కింటాల్ సోన ధాన్యానికి అత్యధికంగా రూ.2162 ధర పలికింది. అలాగే అతి తక్కువగా రూ.1889 ధర పలికింది.అలాగే 11 కింటాళ్ళ హంస ధాన్యాన్ని రైతులు విక్రయానికి తీసుకవచ్చారు. కింటాల్ హంస ధాన్యానికి అత్యధికంగా రూ.1509 ధర పలికింది. అలాగే అతితక్కువగా కూడ అంతే ధర పలికినట్లు మార్కెట్‌అధికారులు తెలిపారు.

## బాధితులకు అండగా టీఆర్ఎస్ ప్రభుత్వం

**-ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందజేసిన ఎమ్మెల్సీ**



**కల్వకుర్తి, జూన్ 03 ప్రభాతవార్త:**రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వం బాధితులకు బాసటగా నిలుస్తోందని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. బడుగు, బలహీన వర్గాలకు వైద్య ఖర్చులను, ప్రమాదవశాత్తు చనిపోతే కుటుంబాలకు ప్రభుత్వం చేయూతనందించడం హర్షదాయాకమని ఆయన అన్నారు. వెల్దండ మండలం పెద్దాపూర్ గ్రామానికి వినోద్‌కు మంజూరైన రూ.36వేలు, మాడ్గుల మండలం గిరికొత్తపల్లి గ్రామానికి చెందిన మౌనికకు మంజూరైన రూ.22వేలు, నారాయణరెడ్డికి మంజూరైన రూ.20వేలు, మొగులమ్మకు మంజూరైన రూ.30,500ల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ పనిచేస్తున్నారన్నారు. అదే విధంగా ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న ఎపీఎం కృష్ణయ్యను ఎమ్మెల్సీ పరామర్శించి రూ.10వేల ఆర్థిక సహయం అందించారు. కార్యక్రమంలో కేశమలకృష్ణ, నాయకులు తదితరులు ఉన్నారు.

# రైతన్నకు వెనుదన్నుగా నిలిచిన బీఆర్ఎస్ ప్రభుత్వం

**•ఎంపీ పోతుగంటి రాములు**

**వెల్దండ, జూన్ 03 ప్రభాతవార్త:** కోట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ రైతన్నకు వెనుదన్నుగా నిలిచి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి దిగ్విజయంగా అమలుపరుస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కిందని ఎంపీ పోతుగంటి రాములు అన్నారు. వెల్దండ మండల పరిధిలోని 9 క్లస్టర్ పరిధిలోని రైతు వేధికల్లో దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం రైతు దినోత్సవాన్ని రైతులతో కలిసి ఘనంగా నిర్వహించారు.వెల్దండ మండల కేంద్రంలో రైతు వేధిక భవన్‌లో నిర్వహించిన రైతు దినోత్సవ కార్యక్రమానికి ఎంపీ పోతుగంటి రాములు, జెడ్పీవైస్‌చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోళి శ్రీనివాస్‌రెడ్డి, జెడ్పీటీసీ ధ్యాప విజితారెడ్డి,ఎంపీపీ విజయజైపాల్‌నాయక్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, రైతు సమన్వయ కన్వీనర్ భాస్కర్‌రావులు హజరై రైతులతో కలిసి గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించి రైతు వేధిక వద్ధకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పాలనలో అన్నం పెట్టే రైతును చిన్న చూపుగా చూసి వారికిప్రభుత్వం నుంచే వచ్చే సంక్షేమ ఫలాలు అందక రైతులు ఆత్మహత్యలు చేసుకొని కుటుంబాలు శోక సంద్రంలో మునిగాయని, సీఎం కేసీఆర్ హయంలో దేశంలో కనివినీ ఎరుగని సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి రైతు రాజ్యాన్ని ఏర్పాటు చేసి రైతుబంధువుగా నిలిచారన్నారు. రైతుబంధు, రైతు భీమా, సకాలంలో ఎరువులు, 24 గంటల ఉచిత విద్యుత్, మిషన్ కాకతీయ పథకాలు ప్రవేశ పెట్టి రైతులను రాజు చేయడం దిశగా అడుగులు వేస్తున్నారన్నారు. దేశం మొత్తం కేసీఆర్ పాలనను హర్షిస్తున్నారని తెలిపారు. అనంతరం రైతులతో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ చంద్రశేఖర్, ఎంపీడీఓ శ్రీనివాస్, ఏఓ మంజుల, రైతు కన్వీనర్లు, సర్పంచ్‌లు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు, రైతులు తదితరులు ఉన్నారు.



రైతు ఉత్సవాల్లో మాట్లాడుతున్న ఎంపీ పోతుగంటి రాములు

## కొనసాగుతున్న షాపింగ్ కాంప్లెక్స్ బాధిత లబ్ధిదారుల నిరసనదీక్ష



దేవరకద్రలో నిరసనదీక్ష చేస్తున్న భాధిత లబ్ధిదారులు

**దేవరకద్ర,జూన్ 03 ప్రభాతవార్త:** దేవరకద్రలో స్థానిక శ్రీ ఈశ్వర వీరప్పయ్యస్వామి దేవస్థానం షాపింగ్ కాంప్లెక్స్ భాధిత లబ్ధిదారులు చేస్తున్న నిరసనదీక్ష శనివారం కూడ కొనసాగింది. దీంతో షాపింగ్ కాంప్లెక్స్ భాధిత లబ్ధిదారులు చేస్తున్న దీక్షలు 7వరోజుకు చేరాయి.ఈ దీక్షకు సిపిఐ నాయకుడు సాంబశివుడి మద్దతు పలికారు. ఈ నిరసనదీక్షలను భాధిత లబ్ధి దారులు గత నెల 28న ప్రారంభించారు. అయితే ఈ సమస్యను ఎవరు పట్టించుకోకపోవడంతో వారు మళ్ళీ నిరసనదీక్ష చేపట్టిన విషయం విధితమే. ఈ సందర్భంగా బాధిత లబ్ధిదారులు ప్రసంగించారు. 2019లో విద్యుత్ సబ్‌స్టేషన్ సమీపంలోనున్న శ్రీ ఈశ్వర వీరప్పయ్యస్వామి దేవస్థానానికి సంబంధించిన స్థలంలో 54 షాపులు నిర్మిస్తామని 54 కుటుంబాల వారితో ఒక్కొక్కరితో దాదాపు రూ.4లక్షల వరకు డిడిలు తీసుకున్నారన్నారు.అయితే ఇంతవరకు దాదాపు 4 ఏళ్ళు గడుస్తున్న షాపింగ్ కాంప్లెక్స్ పనులు పూర్తి చేయలేదని వారు ఆవేదన వ్యక్తపరిచారు.దీని గురించి ఎవరు కూడ పట్టించుకోవడంలేదని వారు ఆరోపించారు.ఈ విషయంలో ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు పట్టించుకొని వెంటనే మా సమస్యను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు పెద్దఎత్తున

## కార్పొరేట్‌కు ధీటుగా విద్యాబోధన

**- బడిబాట కార్యక్రమంలో డీఈవో రవీందర్**





రామచంద్రాపురంలో బడిబాట ర్యాలీ నిర్వహిస్తున్న డీఈవో రవీందర్, ఉపాధ్యాయ బృందం

**మహబూబ్‌నగరన్ ప్రతినిధి, జూన్3, ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ గ్రామీణ మండలంలోని రామచంద్రాపురం ప్రొఫెసర్ బడిబాట కార్యక్రమాన్ని డీఈవో రవీందర్ శనివారం ప్రారంభించారు. స్వయంగా విద్యాధికారే ఓ విద్యార్థి ప్రవేశపత్రం నింపి పాఠశాలలో చేర్చుకున్నారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మన ఊరు-మన బడి పథకంలో భాగంగా కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ఆంగ్ల బోధన ప్రారంభించిందన్నారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో విద్యాబోధన జరుగుతుందని, కావునా బడీడు పిల్లలను బడిలో చేర్పించాలని కోరారు. సర్కార్ బడిలో చేర్పింపి పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్‌రాణెమ్మ, ఎంపీటీసీలావణ్య, సమగ్రశిక్షసమన్వయకర్తలు బాలుయాదవ్ బైకాని, పల్లవి, శ్రీకాంత్, నాగేశ్వర్‌రెడ్డి, శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయురాలు భాంతి, బాలపీర్ పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను కలసిన ప్రదీప్‌కుమార్‌గౌడ్



**దేవరకద్ర,జూన్ 03 ప్రభాతవార్త:** కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ద రామయ్యను శనివారం దేవరకద్రకు చెందిన టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాటం అనిత ప్రదీప కుమార్‌గౌడ్ కలిశారు. కర్ణాటక ఎన్నికల్లో గెలిచి సిద్దరామయ్య ముఖ్య మంత్రి అయిన సందర్బంగా బెంగుళూరులో ఆయన నివాసంలో ఆయనను కాటం ప్రదీప్‌కుమార్‌గౌడ్ తన కుటుంబ సభ్యులతో కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్బంగా ప్రదీప కుమార్‌గౌడ్ ఆయన ఆశిస్సులు తీసుకొన్నారు.తెలంగాణలో కూడ కర్ణాటక మాదిరిగా కాంగ్రేస్ పార్టీవచ్చే ఎన్నికల్లో విజయదుందుబి మోగించాలని ముఖ్యమంత్రి సిద్దరామయ్య ప్రదీప్ కుమార్‌గౌడ్‌కు సూచించారు. ఈ విషయంలో తమ సహకారం అందిస్తామని సిద్దరామయ్య హామి ఇచ్చారు.పార్టీ పటిష్టతకు పాటుపడాలని సూచిం చారు.ఈ కార్యక్రమంలో కోయిల్‌సాగర్ మాజీ యంపీటీసీ కాటం అనిత తదితరులు పాల్గొన్నారు.

## ఇంటిగ్రేట్ మార్కెట్‌లో నూతనంగా నిర్మిస్తున్న వెజిటేబుల్ షాపులను పరిశీలించిన మున్సిపల్ ఛైర్మన్



**గద్వాల ప్రతినిధి,జూన్ 03 ప్రభాతవార్త:** గద్వాల జిల్లా కేంద్రంలోని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి సహాయ సహకారాలతో నూతనంగా నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌లో వెజిటేబుల్ షాపులను మున్సిపల్ ఛైర్మన్ బిఎస్ కేశవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు తర్వాత సీఎం కెసిఆర్, మంత్రి కెటిఆర్ గద్వాల ఎమ్మెల్యే సహాయ సహకారంతో గద్వాలకు ఇంటిగ్రేట్ మార్కెట్ ఏర్పాటు చేయడం జరిగింది. వెజ్,నాన్‌వెజ్ సూపర్ మార్కెట్ కిరాణం జనరల్ స్టోర్‌తో పాటు ఇతరత్రా అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. త్వరగా పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత కాంట్రాక్టర్లను,అధికారులను కోరారు.కార్యక్రమంలో కౌన్సిలర్లు టి.శ్రీను, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



పాంరెడ్డిపల్లి రైతు వేదికలో మాట్లాడుతున్న డీపీవో సురేష్ కుమార్



**అమరచింత,జూన్3,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని డీపీవో సురేష్ కుమార్ అన్నారు. శనివారం అమరచింత మండల పరిధిలోని పామిరెడ్డిపల్లి నాగల్ కడుమూర్, నందిమల్ల గ్రామాలలో రైతు వేదికలో నిర్వహించిన తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను అధికారులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల పెట్టుబడి సాయం చేస్తుందని రైతులు చనిపోతే రాష్ట్ర ప్రభుత్వం రైతు భీమా ద్వారా 5 లక్షలు కుటుం బానికి అండగా ఉంటుందని ఆయన తెలిపారు. తెలంగాణ దశాబ్ది ఉత్స వాలకు రైతులు ఎద్దులబండ్ల ర్యాలీలు నిర్వహించారు. అలాగే గిరిజన సాంప్రదాయ దుస్తులతో నృత్యం చేస్తు రైతు వేదికల దగ్గరకు చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, అధికారులు ప్రజాప్రతి నిధులు, టీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వార్త VAARTHA CLASSIFIEDS వార్త VAARTHA CLASSIFIEDS

FOR SALE
★ PLOT FOR SALE: 175 SQ. YD. NORTH EAST CORNER PLOT IN JADCHERLA KVMPT
CALL - 9948124949
(Ro.No. 8304)

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## సీఎం కేసీఆర్ పర్యటన నేపథ్యంలో పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ ఎస్.మోతిలాల్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్ 03 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ కార్యాలయ సమీకృత భవనం, జిల్లా ఎస్పీ కార్యాలయం, మెడికల్ కళాశాల భవనాలను ప్రారంభించేందుకు ఈ నెల 6న జిల్లాకు సీఎం కేసీఆర్ విచ్చేస్తున్నారని, సీఎం కేసీఆర్ పర్యటనకు పకడ్బంది ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ ఎస్.మోతిలాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సీఎం పర్యటన ఏర్పాట్లపై అదనపు కలెక్టర్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం పర్యటనకు సంబంధించిన వివిధ సందర్భాల్లో విధులు నిర్వహించేందుకు జిల్లా అధికారులకు జిల్లా కలెక్టర్ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని అధికారులను ఆదేశించారు. ఏ ఒక్క అధికారి కూడా తమకు అప్పగించిన బాధ్యతల్లో నిర్లక్ష్యంవహించకుండా అత్యంతజాగ్రత్తగా నియమ నిబంధనల ప్రకారం నిర్వర్తించాలని ఆదేశించారు. వీవీఐపీల పర్యటనలో అమలు చేసే ప్రతి అంశాన్ని ముందస్తుగానే క్షుణ్ణంగా పరిశీలించి సమర్థవంతంగా బాధ్యతలను పూర్తి చేయాలన్నారు. జిల్లాకు జిల్లా యంత్రాంగానికి మంచి పేరు ప్రతిష్టలు వచ్చేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. పార్టీ కార్యాలయం, పార్టీ బహిరంగ సభ స్థలంలకు ఇన్‌చార్జిలుగా అధికారులకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా పరిశీలించాలన్నారు. అదే విధంగా ముఖ్యమంత్రి జిల్లా నుంచి రోడ్డు మార్గంలో ప్రయాణించే రోడ్డుకు ఇరువైపులా ఎలాంటి అపరిశుభ్రత లేకుండా చూడాల్సిన బాధ్యత సంబంధిత శాఖ అధికారులపైనే ఉంటుందన్నారు. ఆర్డీఓలు, తహసీల్దార్లు నిర్వహించాల్సిన బాధ్యతలపై ఆయన సమీక్షించారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అధికారుల పాసులు తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ ఏఓ.శ్రీనివాసులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆర్డీఓలు, తహసీల్దార్లు తదితరులు ఉన్నారు.

# తెలంగాణ ఆకాంక్షలు ఆకాశంలోనే మిగిలాయి

**- సీపీఎం మండల కార్యదర్శి బాల్‌రెడ్డి**




మాట్లాడుతున్న బాల్‌రెడ్డి

**వీపనగండ్ల, జూన్3, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం జరిగి 10 ఏండ్లు అయిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం దశాబ్ద సంబరాలు జరుపుతున్నది.సంబరాలు సరే కానీ రాష్ట్రం కోసం పోరాడిన ప్రజల ఆశలు, ఆకాంక్షల మాటేమిటీ? నిధులు,నీళ్లు, నియామకాలు, ఆత్మ గౌరవం, స్వేచ్ఛ ప్రజాస్వామ్యం కోసమే కదా తెలంగాణ ప్రజలు పోరాడింది. త్యాగాలు చేసింది. ఆశలు నిరాశలుగా మిగిలాయి. త్యాగాలు ఒకరివిగా, భోగాలు మరొకరివిగా పరిస్థితి మారిందని సీపీఎం మండల కార్యదర్శి బాల్‌రెడ్డి అన్నారు. సీపీఎం వీపనగండ్ల మండల కమిటీ సమావేశం మహబూబ్ బాషా అధ్యక్షతన పార్టీ మండల కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి బాల్‌రెడ్డి మాట్లాడుతూ... నిరుద్యోగుల ఖాళీలు నింపలేదు, ఉద్యోగ నోటిఫికేషన్స్ అవినీతి, అక్రమాలకు నిలయమయ్యాయి. విద్యాలయాలు, యూనివర్సిటీలు నిధులు లేక ఖాళీలు నింపక కొటిగట్టిపోతున్నాయి. 10 ఏండ్ల తెలంగాణలో ఒక్కరికీ ఇండ్ల జాగా ఇవ్వలేదు. డబుల్ బెడ్ రూమ్ పథకం పడకేసింది. పోడు భూములన్నింటికి పట్టాలు ఇచ్చే అవకాశం లేదు. కార్పోరేట్ కంపెనీలకు బడా పారిశ్రామిక వేత్తలకు, ప్రభుత్వ భూములు అప్పగిస్తున్నారు. సామాన్య ప్రజలు సమస్యలపైన నిరసనలకు తెలంగాణ రాష్ట్రంలో అవకాశం లేదు. ధర్నా చౌక్ వద్దంటూ ప్రభుత్వం కత్తి కడుతుంది. అక్రమ అరెస్టు, రౌడీ షీటర్ మోపడం, నిర్బంధ పద్ధతులు కాంగ్రెస్ హాయం కంటే ఎక్కువగా సాగుతున్నాయి. రైతు రుణాలు మాఫీ చేస్తామని చేయలేదు. పంట కొనుగోలు సరిగా లేదు. కౌలు రైతులను పట్టించుకోవడం లేదు. అవినీతి తారాస్థాయిలో ఉన్నది. కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్, పార్ట్ టైం ఉద్యోగుల రెగ్యులరైజేషన్ చేయలేదు. ఉద్యోగులకు 9 సంవత్సరాలుగా ప్రమోషన్స్ లేవు. ఒక్క మాటలో ఆకాంక్షలు ఆకాశంలోనే మిగిలాయి. ప్రతిపక్షాలు , ప్రజలు ప్రగతి భవన్ మెట్లెక్కి అడిగే అవకాశమే లేదు. అధికారాలు అన్ని ఒక్కరి చేతిలో కేంద్రీకృతం అయ్యి, ఇది ప్రజాస్వామ్యమా అన్నట్లుగా పరిస్థితి ఉంది. ఈ స్థితిలో సంబురాలు అధికారంలో ఉన్న వారికేనని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి బాల్‌రెడ్డి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు మహబూబ్ బాషా, మురళి, మండల నాయకులు సర్పంచ్ మౌలాలి, ఈశ్వర్, నాగరాజు, రామచంద్రగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘోర రైలు ప్రమాద మృతులకు నివాళి



నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు

**వనపర్తి టౌన్, జూన్3, ప్రభాతవార్త:** ఒడిస్సా రాష్ట్రం బాలాసోర్ లో ఘోర రైళ్ల ప్రమాదంలో మరణించిన వారికి, వనపర్తి పట్టణానికి చెందిన ఫోటోగ్రాఫర్ శ్రీనివాసులు ఆకస్మిక మరణం చెందడంతో జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో బీజేపీ నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు బి.కృష్ణ మాట్లాడుతూ... ఒడిస్సా రాష్ట్రంలోని బాలాసోర్ జిల్లాలో గత రాత్రి ఘోర రైలు ప్రమాదంలో చాలా మంది ప్రయాణికులు మరణించడం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని , ప్రమాద వార్త తెలిసిన వెంటనే ప్రధాని నరేంద్రమోడీ మృతుల కుటుంబాలకు ప్రభుత్వం తరపున ఆర్థికసాయం ప్రకటించారని రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ హుటాహుటిన ప్రమాద స్థలికి చేరుకుని సహాయక చర్యలలో పాల్గొంటున్నారని ప్రభుత్వపరంగా కాకుండా స్వచ్ఛంద సంస్థలు కూడా మానవతా హృదయంతో సాయం అందించి నష్టపోయిన కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఇంచార్జీ బోసుపల్లి ప్రతాప్, ఓబీసీ మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీశైలం, నాయకులు రామన్నగారి వెంకటేశ్వర్ రెడ్డి, బండారు కుమారస్వామి, అనుజ రెడ్డి, ఎండి కరీం, శ్రీనివాస్‌గౌడ్, రాజశేఖర్‌గౌడ్, ప్రవీణ్, వెంకట రామిరెడ్డి, మహేందర్, నందిమల్ల రవి, జ్ఞానేందర్ నివాళులర్పించారు.

## ప్రతి రోజు ఆహారంలో చిరుధాన్యాలను అలవాటు చేసుకోవాలి

**● జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు వారణాసి కల్పన**



పౌష్టికాహారంపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**వనపర్తి టౌన్, జూన్3, ప్రభాతవార్త:** ప్రతి రోజు ఆహారంలో చిరుధాన్యాలను అలవాటు చేసుకోవాలని అప్పుడే పిల్లలు మానసికంగా శారీరకంగా బలంగా ఎదుగుతారని జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు వారణాసి కల్పన అన్నారు. రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు గీతామూర్తి ఆదేశాలనుసారం శనివారం పట్టణంలోని అంగన్వాడీ కేంద్రాలను (25,33 సెంటర్లను) సందర్శించి అంగన్వాడీ పిల్లల తల్లులకు చిరుధాన్యాల ప్రాధాన్యతను వివరించారు. నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చి 9 సం.లు అవుతున్న సందర్భంగా అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, అందులో భాగంగా అంతర్జాయతీ చిరుధాన్యాల సంవత్సరంగా ప్రకటించి దేశీయంగా చిరుధాన్యాల ఉత్పత్తులను ప్రోత్సహించడం జరిగిందని అన్నారు. ఆహారంలో ఏదో ఒక రూపకంగా చిరుధాన్యాలను ఉపయోగించాలని పిల్లలు కూడా ఫాస్ట్ ఫుడ్‌కి అలవాటు కాకుండా చిరుధాన్యాలతోనే రకరకాల వంటలను స్నాక్స్‌ను తయారు చేసి తినిపించాలని అందరు చిరుధాన్యాలను ఆహారం తీసుకుంటూ ఆయురారోగ్యాలతోఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షురాలు సమిత్రమ్మ, పద్మమ్మ, ప్రధాన కార్యదర్శికవిత, అలివేలు, అంగన్వాడీ టీచర్ శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుర్తిలో 100 పడకల ఆసుపత్రికై నేడు బీజేపీ నిరసన దీక్ష



సమావేశంలో మాట్లాడుతున్న మొగిలి దుర్గప్రసాద్, నీరుకంటి రాఘవేందర్‌గౌడ్

**కల్వకుర్తి,జూన్ 03 ప్రభాతవార్త:** కల్వకుర్తి నియోజకవర్గానికి 100 పడకల ఆసుపత్రి మంజూరుకై ఆదివారం కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వాసుపత్రి నిరసన దీక్ష చేపడుతామని బీజేపీ జిల్లా నాయకులు మొగిలి దుర్గప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు నీరుకంటి రాఘవేందర్‌గౌడ్‌లు పేర్కొన్నారు. శనివారం కల్వకుర్తి పట్టణంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు బోడ నర్సింహ్మా అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కల్వకుర్తి ప్రాంతం గుండా రెండు జాతీయ రహదారులు ఉండటం, అనునిత్యం రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకొని అనేక మంది సరైన వైద్యం అందక చాలా మంది చనిపోతున్నారని పేర్కొన్నారు. కల్వకుర్తి ప్రాంతంలో నిరుపేద ప్రజలు హైదరాబాద్ వెళ్లి ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి లక్షలకు లక్షలు ఫీజులు కట్టి అన్నమో రామచంద్ర అని కాలం వెళ్లదీయడం జరుగుతుందని, నాగర్‌కర్నూల్ జిల్లాలో నాగర్‌కర్నూల్‌తో పాటు కొల్లాపూర్, అచ్చంపేట పట్టణాలకు100 పడకల ఆసుపత్రి మంజూరు చేసి కల్వకుర్తికి మాత్రం మొండి చేయి చూపడం స్థానిక ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అసమర్థత పాలనకు నిదర్శనమన్నారు. ఎంపీ, ఎమ్మెల్సీలతో పాటు ఈ ప్రాంత ప్రజా ప్రతినిధులు పట్టించుకోక పోవడంతో కల్వకుర్తి నియోజకవర్గానికి రావాల్సిన ప్రభుత్వ కార్యాలయాలు, పథకాలు ఇతర ప్రాంతాలకు తరలివెళ్తున్నాయని దుయ్యబట్టారు. కల్వకుర్తి ప్రాంతానికి 100 పడకల ఆసుపత్రి కోసం బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో నేడు నిరసన దీక్ష చేపడుతున్నామని, దీక్ష కార్యక్రమానికి మాజీ జాతీయ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి, జిల్లా పార్టీ అధ్యక్షులు సుధాకర్‌రావులు పాల్గొంటారని పేర్కొన్నారు. దీక్ష శిబిరానికి బీజేపీ నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో హజరై విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు అభిలాష్‌రెడ్డి, నాయకులు బాబిదేవ్, శేఖర్‌రెడ్డి, శ్రీకాంత్‌యాదవ్, శివ, నవీన్, సైదులుగౌడ్, లక్ష్మి నరసింహ ఉన్నారు.

## ఘనంగా బండహన్మిరెడ్డి జన్మదిన వేడుకలు



**దేవరకద్ర,జూన్03 ప్రభాతవార్త:** దేవరకద్రలో శనివారం బీఆర్ఎస్ యూత్ నాయకుడు బండహన్మిరెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బండహన్మిరెడ్డిని బీఆర్ఎస్ యూత్ నాయకులు పూలమాలలువేసి శాలువాలతో సత్కరించారు. అలాగే కేక్‌కట్‌చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు జెట్టినరసింహ్మారెడ్డి, బీఆర్ఎస్ యూత్ నాయకులు యుగేందర్‌రెడ్డి, రాధాకృష్ణ, సయ్యద్‌జకీ, చెన్నప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రైతు దినోత్సవ వేడుకలు



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న సైదయ్య



**పెద్దమందడి, జూన్3, ప్రభాతవార్త:** ఉద్యాన కళాశాల మోజర్లలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని రైతు దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డాక్టర్ పి.సైదయ్య పాల్గొని ఉద్యాన రంగంలో కొత్త ఆవిష్కరణల వైపు మొగ్గ చూపాలని నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని కోరారు. రైతు దినోత్సవం సందర్భంగా కళాశాల ఆవరణంలో విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి, ముఖ్య అతిథిగాహాజరైన సైదయ్యచేతుల మీదుగా బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థివ్యవహారాల అధికారి రాజశే ఖర్, డాక్టర్ విజయ్, డాక్టర్ పూర్ణిమ, మిశ్ర, డాక్టర్ షహనాజ్, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

**మూసాపేట, జూన్ 03 ప్రభాతవార్త :** మూసాపేట మండల కేంద్రంతో పాటు పోల్కంపల్లి, వేముల, జానంపేట గ్రామాల్లో శనివారం రైతు దినోత్సవ వేడుకలు పురస్కరించుకుని ఆయా గ్రామాల్లో ఎద్దుల బండ్లతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీటిసి ఇంద్రయ్యసాగర్ మాట్లాడుతూ తెలంగాణ దశాబ్ద ఉత్సవాల్లో భాగంగా రైతు దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్నామని రైతులందరికి రైతు దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని తెలిపారు. దేశానికి వెన్నముక రైతు అని అలాంటి రైతు కష్టాలు తెలిసిన ఏకైక వ్యక్తి ముఖ్యమంత్రి కెసిఆర్ అని కాళేశ్వరం ప్రాజెక్టు నిర్వహించి కొన్ని లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నారని తెలిపారు. అలాగే మన ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ఎడ్యుకేషన్ ద్వారా నీరు తీసుకొచ్చి మూసపేట మండలాన్ని దేవరకద్ర నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేశారని తెలిపారు. అలాగే రైతులకు 24 గంటల కరెంటు అందిస్తున్నామని రైతులు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందనే విషయం కెసిఆర్‌కు తెలుసు కాబట్టి రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చారని రైతుబంధు, రైతు భీమా ద్వారా ప్రతి రైతుకు మేలు జరుగుతుందని తెలిపారు. గ్రామాల్లో తెలంగాణ రాకముందు పరిస్థితి ఎలా ఉండే తెలంగాణ వచ్చినంక ఎలా అభి వృద్ధి జరిగింది ప్రతి ఒక్కరు అర్థం చేసుకోవాలని ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వం బలపర్చాలని తెలిపారు. అనంతరం ఈసందర్భంగా మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు భాస్కర్‌గౌడ్ మాట్లాడుతూ మూసాపేట మండలంలో రైతుబంధు పథకం ద్వారా 7825 మంది రైతులకు 74 కోట్ల ఆరు లక్షల 75,527 వచ్చాయని అలాగే దురదృష్టం కొద్ది రైతు మరణిస్తే రైతు కుటుంబానికి రైతుబంధు ద్వారా 150 మంది రైతులకు ఏడున్నర కోట్లు వచ్చాయని తెలిపారు. రైతులు వేసిన పంటనే వేయకుండా పంట మార్పిడి చేసి వ్యవసాయంలో అధిక లాభాలు పొందాలని తెలిపారు. కొన్ని సంవత్సరాల క్రితం రైతులు వ్యవసాయం చేయాలంటే పెట్టుబడి కోసం గ్రామాల్లో ఉండే షావుకారుల దగ్గరికి వెళ్లేవారని తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి కెసిఆర్‌అయ్యాక రైతులకు పెట్టుబడి సహాయం అందిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో తహసిల్దార్ మంజుల, ఎంపిపి గుపని కళావతి కొండయ్య, జడ్పీటిసి ఇంద్రయ్యసాగర్, మండల వ్యవసాయ అధికారి రాజేందర్‌రెడ్డి, ఎంపిడిఓ స్వరూప, ఎంపిఓ సరోజ, మండల రైతుబంధు సమితి అధ్యక్షుడు భాస్కర్‌గౌడ్, మండల సింగిల్‌విండో అధ్యక్షుడు బండ వెంకటేశ్వర్‌రెడ్డి, మండల కో ఆప్షన్‌సభ్యుడు ఎండి జమీర్, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడులక్ష్మి నరసింహయాదవ్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఆయా గ్రామాల ఎంపిటిసిలు, ఉపసర్పంచ్‌లు, ఆయా గ్రామాల రైతు కో ఆర్డినేటర్ అధ్యక్షులు రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



**మల్దకల్, జూన్ 03 ప్రభాతవార్త:** మండలంలోని అన్ని రైతు వేదికలలో రైతు సంబరాలు నిర్వహించారు. ఇందులో భాగంగా అన్ని రైతు వేదికలలో ఎడ్ల బండ్లతో ర్యాలీలు భారత జాతీయ గీతంతో మొదలుకొని అన్ని రైతు వేదికలలో రైతులను సన్మానించారు. కార్యక్రమంలో భాగంగా మల్దకల్ మండలంలోని మద్దెలబండ, మల్దకల్, పెద్దపల్లి గ్రామాలలో ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి, మార్కెట్ యార్డు ఛైర్మన్ శ్రీధంగౌడ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. అదేవిధంగా బిజ్వారం గ్రామంలో ఎంపిపి రాజారెడ్డి, జడ్పీటిసి ప్రభాకర్‌రెడ్డి, అమరవాయిలో అడిషనల్ కలెక్టర్, పెద్దపల్లి, విఠలాపురంలో పాక్స్ ఛైర్మన్ తిమ్మారెడ్డి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇతర గ్రామాలలో గ్రామ ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, రైతు సమన్వయసమితి కార్యదర్శులు, పాక్స్ డైరెక్టర్స్, పంచాయతీ సెక్రెటరీలు, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

● మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ రవినాయక్




దోకూర్‌లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ రవినాయక్

**దేవరకద్ర, జూన్03(ప్రభాతవార్త:** ప్రభుత్వ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రవినాయక్ అన్నారు. దేవరకద్ర మండలం దోకూర్‌లో శనివారం రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రవినాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి కలెక్టర్ ప్రసంగించారు. రైతుల సంక్షేమానికి పలు పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. ముఖ్యంగా రైతుబంధు, రైతుభీమాల పథకాలతో పాటు సబ్సిడి విత్తనాలను రైతులకు అందించడం జరుతుందన్నారు. ఈ విధంగా వివిధ పథకాల వల్ల రైతులకు ఎంతగానో ప్రయోజన చేకూరుతుందన్నారు. అలాగే వ్యవసాయానికి సంబందించి ఎన్నో మార్పులు వచ్చాయన్నారు. మిషన్‌కాకతీయ వల్ల జిల్లా వ్యాప్తంగా భూగర్బజలాలు బాగా పెరిగాయన్నారు. జిల్లాలో రైతుబంధు పథకం కింద 2లక్షల19వేల848 మందికి దాదాపు 19వందల17కోట్ల రూపాయలను అందించడం జరిగిందన్నారు. బోర్లు కూడ రిచార్జిఅయ్యాయన్నారు. రైతులను ఈ విధంగా ఆర్థికంగా ఎదుర్కోవడానికి ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందన్నారు. ఇలా ఎన్నో రైతుల ప్రయోజనాలకోసం పలుపథకాలనుప్రవేశపెట్టడంజరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో యంపీపీ కెంగూరి రమాశ్రీకాంత్‌యాదవ్, తహశీల్దార్ జ్యోతి, యంపీడీఓ శ్రీనివాస్, దేవరకద్ర పిఏసిఎస్ చైర్మెన్ నరేందర్‌రెడ్డి, జిల్లా వ్యవసాయాధికారి వెంకటేశ్, క్లస్టర్ ప్రత్యేక అధికారి, సర్పంచ్ శ్యాంసుందర్‌రెడ్డి లతో పాటు వ్యవసాయశాఖసిబ్బంది, క్లస్టర్‌పరిదిలోనిఆయాగ్రామాల రైతులు పాల్గొన్నారు.

## రైతుల అభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

● గద్వాల జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి



ఎద్దుల బండ్ల ర్యాలీలో పాల్గొన్న కలెక్టర్

**గద్వాల ప్రతినిధి, జూన్ 03 ప్రభాతవార్త :** తెలంగాణ రైతుల అభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని జిల్లాకలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. శనివారం తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా రైతుదినోత్సవాన్ని మానవపాడు మండలం కొరివిపాడు (కొరివిపాడు, చంద్రశేఖర్‌నగర్, శ్రీనగర్) క్లస్టర్ రైతు వేదికలో రాష్ట్ర అయుష్ డైరెక్టర్ ప్రశాంతి, స్థానిక ఎమ్మెల్యే డా.వి. అబ్రహంతో కలిసి రైతు దినోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దాదాపు 2 కి.మీ. దూరంలో ఉన్న రైతు వేదికకు ఎద్దుల బండిలో వందలాది మంది రైతులతో డప్పులు, రైతుల కోలాహలం మధ్య రైతు వేదికకు తరలివెళ్లారు. రైతు వేదికలో జరిగిన కార్యక్రమంలో మన తెలంగాణ దేశానికే అన్నపూర్ణ అనే ముఖ్యమంత్రి సమాచారాన్ని వ్యవసాయ అధికారి గోవింద్‌నాయక్ రైతులకు చదివి వినిపించారు. అనంతరం జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడి తొమ్మిది సంవత్సరాలు పూర్తయి పదవ సంవత్సరంలో ప్రవేశిస్తున్నందున రాష్ట్ర ప్రభుత్వం 21 రోజులపాటు దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఏరువాక పౌర్ణమి ముందు ఈ పండగ వాతావరణం నిర్వహించుకోవడం ఆనందంగా ఉందన్నారు. తెలంగాణ ఏర్పడ్డాక వ్యవసాయం ఎంతో అభివృద్ధి చెందిందని అన్నారు. రైతులు ఆరు తడిపంటలైన కంది, పత్తి, ఆయిల్‌పామ్ సాగు చేయడం వల్ల అధిక లాభాలు ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. ఏప్రిల్, మే మాసాలలో కురిసిన అకాల వర్షాలకు కొంతమేర పంట నష్టం వాటిల్లిందని కలెక్టర్ అన్నారు. అన్ని రంగాలలో అభివృద్ధి సాధించి తెలంగాణ రాష్ట్రం అన్నపూర్ణ రాష్ట్రంగా ఏర్పడిందని, ప్రతి 5 ఎకరాలకు ఒక క్లస్టర్‌గా ఏర్పాటు చేసి ఏఈఓలను ఏర్పాటు చేసిందని, జిల్లాలో 97 క్లస్టర్లు ఉన్నాయని, రైతులు వరి, పత్తి, కందిపప్పు, ఆయిల్‌పంట సాగుపై అవగాహన కల్పించుకుని ఈ పంటలపై దృష్టి పెట్టి సాగు చేస్తే రైతులకు ఆదాయం పెరుగుతుందని అన్నారు. ఎమ్మెల్యే డా. అబ్రహ మాట్లాడుతూ అలంపూర్ నియోజకవర్గంలో ఆర్డీఎస్ పరిదిలోని 87,500ఎకరాలకు సాగునీరుఅందించడానికి ఆర్డీఎస్‌తో పాటు తుమ్మిళ్ల రిజర్వాయర్ నుండి మల్లమ్మ కుంట వరకు నీరందించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఆర్డీఎస్‌లోని చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతులు దేశానికి వెన్నెముక అందుకు ముఖ్యమంత్రి దశాబ్ది ఉత్సవాలలో మొదటిరోజు రైతు దినోత్సవం ఏర్పాటు చేశారని తెలిపారు. కొరివిపాడు గ్రామంలో రూ. 65 లక్షలతోసిసి రోడ్లు వేశామని, 24 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని తెలిపారు. సమావేశం అనంతరం దాదాపు 1400 మంది వరకు రైతులు, గ్రామ ప్రజలు భోజనాలు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు శ్రీనివాసులు, రాంబాబు, ఎంపిపి అశోక్‌రెడ్డి, డీఏఓ గోవింద్‌నాయక్, రైతు సమితి అధ్యక్షులు వెంకటేశ్వర్లు, శేఖర్‌రెడ్డి, నాగేశ్వర్‌రావు, శ్రీరాంరెడ్డి, అసిస్టెంట్ డిఆర్‌డిఏ నాగేంద్రం, ఎంపిడిఓ రమణారావు, సంబంధిత అధికారులు, రైతులు, మూడు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## రైతులకిచ్చిన హామీలను నెరవేర్చాలి

● బిఎస్పీ నియోజకవర్గ ఇంచార్జ్ సంతోష్‌రెడ్డి

**చిన్నచింతకుంట, జూన్ 03 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ముందుగా రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని బహుజన సమాజ్ పార్టీ దేవరకద్ర నియోజకవర్గ ఇంచార్జి సంతోష్‌రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ఎన్నికల సమయంలో లక్ష రుణమాఫీ చేస్తానని రైతులకు ఇచ్చిన హామీని కెసిఆర్ మరిచిపోయారని వెంటనే రుణమాఫీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర రాక తీవ్రంగా నష్టపోతున్నారని పండించిన ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేయక వర్షానికి తడిసి తీవ్రంగా నష్టపోయిన ధాన్యాన్ని అమ్ముదామంటే దళారుల దోపిడి, రైస్ మిల్లర్ల తరుగు పేరిట దోచుకుంటున్న కెసిఆర్ ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో అప్పుల పాలైన రైతన్నలు ఆత్మహత్యలు చేసుకుంటున్నా పరామర్శించకపోవడం దారణమన్నారు. రాష్ట్రంలో ఆత్మహత్యలపై శ్వేతపత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రైతుబంధులో భూస్వాములే అధిక సంఖ్యలో ఉన్నారని చిన్న, సన్నకారు రైతులకు రైతుబంధు కింద ఎన్ని కోట్లు ఇస్తున్నారో తెలపాలన్నారు. ధరణి పోర్టల్, రెవెన్యూ రికార్డుల డిజిటలేజేషన్ పేరిట సాగుదారు కాలనీ ఎందుకు తొలగిస్తున్నారని, రైతులకు పంటల భీమా ఎందుకు చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. నకిలీ విత్తనాల అమ్మకందారులపై పిడి యాక్ట్ నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో బిఎస్పీ జిల్లా ఉపాధ్యక్షులు మాసన్న, అసెంబ్లీ మహిళా అధ్యక్షురాలు ఫాతిమా, సిసి కుంట, కొత్తకోట, దేవరకద్ర మండల అధ్యక్షులు రవిందర్, గౌస్, సాగర్‌లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీఎస్పీ నియోజకవర్గ ఇంచార్జ్ సంతోష్‌రెడ్డి

# ఘనంగా రైతు దినోత్సవ వేడుకలు

● తెలంగాణ రైతులు దేశానికి ఆదర్శంగా నిలిచారు

● రైతు బీమా రైతుల కుటుంబాలకు ఒక వరం : ఎమ్మెల్యేలు

**కెటిదొడ్డి, జూన్ 03 ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లా నియోజకవర్గంలోని కెటిదొడ్డి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన రైతు దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి హాజరయ్యారు. ఎమ్మెల్యేకు, మండల ప్రజాప్రతినిధులు, అధికారులు శాలువా కప్పి, పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు. కెటిదొడ్డి మండల కేంద్రం, కెటిదొడ్డి మండల పరిధిలోని కుచినెర్ల, సుల్తానాపురం, ఎడ్లబండ్లు ర్యాలీలో పాల్గొని ఎమ్మెల్యే అలాగే చింతలకుంట గ్రామంలో రైతు వేదిక కార్యక్రమంలో పాల్గొన్నారు. రైతు దినోత్సవ వేడుకల్లోభాగంగా ఎద్దుల బండ్ల ర్యాలీని ప్రారంభించి గ్రామ శివారు నుంచి గ్రామలోని చౌరస్తా వరకుర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈనెల 3 నుండి 22వ తేదీ వరకు నిర్వహిస్తున్న సంబరాల్లో భాగంగా శనివారం రైతు దినోత్సవంలో భాగంగా అన్ని మండలాలలో గ్రామాలలో రైతు దినోత్సవ వేడుకల సందర్భంగా రైతు వేదికల దగ్గర పెద్ద ఎత్తున అలంకరించి రైతులు ఈ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గతంలో గత ప్రభుత్వాలు రైతులను పట్టించుకున్న పాపాన పోలేదని, రైతులు గతంలో సరైన సాగునీరు, కరెంటు లేక పొలాలలో పంటకు సరైన గిట్టుబాటు ధర రాక, సకాలంలో వర్షాలు రాక అప్పుల బాధలతో ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొనేవారు. నేడు తెలంగాణ రాష్ట్రంలో సిఎం కెసిఆర్ నాయకత్వంలో రైతుల శ్రేయస్సు కొరకు ఎకరానికి 5 వేల చొప్పున రైతుబంధు పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. రైతులకు24 గంటల విద్యుత్ సరఫరా (కరెంటు), ఫర్టిలైర్ ఏర్పాటు చేసి అదేవిధంగా ప్రమాదవశాత్తు ఏదైనా జరిగి కుటుంబ పెద్దను కోల్పోతే వారి కుటుంబానికి ఐదు లక్షల రూపాయలు ఇచ్చి వారికి ఆర్థికంగా అండగా నిలవాలనిఅన్నారు. అదేవిధంగా రైతులు పండించిన పంటలను కూడా వరి కొనుగోలు కేంద్రాలు ప్రభుత్వమే కొనుగోలు చేసి వారి ఖాతాలో డబ్బులను జమ చేయడం జరుగుతుంది. రైతులకు కూడా ఒక వేదిక ఉండాలని ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో రైతులకష్ట సుఖాలను తెలుసుకోవడానికి రైతుల సమస్యలను సాదక బాధకాలు తెలుసుకోవడానికి రైతు వేదికను ఏర్పాటు చేసి రైతులకు సమావేశాలు నిర్వహించుకోవడానికి రైతులు కూడా ఆత్మగౌరవంతో బతికే విధగా ఈ రైతు వేదికలను ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. గతంలో వ్యవసాయం దండగ అంటే కెసిఆర్ వ్యవసాయం పండగగా నిరూపించిన నాయకుడు అన్నారు. రైతు దినోత్సవం సందర్భంగా ప్రతి గ్రామంలో రైతులతో రైతు సంబరాలు నిర్వహించి రైతు వేదికల దగ్గర రైతులతో ప్రజా ప్రతినిధులు, అధికారులు కలిసి భోజనం నిర్వహించడం జరిగింది. ఈ నెల 12వ తేదీన సీఎం కెసిఆర్ సభను విజయవంతం చేయాలని కోరారు. మరోసారి సీఎం కెసిఆర్‌ను, అలాగే నన్ను కూడా ఆశీర్వదించాలని కోరారు. రాష్ట్ర వినియోగదారుల ఫోరం చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది దినోత్సవం సందర్భంగా దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రైతు దినోత్సవ సంబరాలు గ్రామ గ్రామాన రైతులతో కలిసి ప్రతి గ్రామంలో పండగ వాతావరణం నెలకొల్పడం జరిగింది. ఏరువాక పౌర్ణమి రైతుల పండగ అని గ్రామాలలో జరుపుకునే విధంగ ఈ రైతు దినోత్సవ పండగ సందర్భంగా ప్రతి గ్రామంలో జరుగుతుంది. దేశానికి వెన్నముక రైతన్న కెసిఆర్ కలలుగన్న రైతు రాజు త్వరలోనే సాధ్యమవుతుందని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర వినియోగదారుల ఫోరం చైర్మన్ గట్టు తిమ్మప్ప, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు చెన్నయ్య, ఎంపిపి మనోరమ్మ, జడ్పీటిసి రాజశేఖర్, వైస్ ఎంపిపి రామకృష్ణ నాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు ఉరుకుంద, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు హనుమంతు, సర్పంచ్‌లు పావని, రాజు, తిక్కన్న, గోపాల్, సింగిల్ విండో డైరెక్టర్ రఘుకుమార్‌శెట్టి, ఎంపిడిఓ మహ్మద్ అజార్ మోహిద్దిన్, ఎంపిఓఅబ్దుల్ సయ్యద్‌ఖాన్, ఏఈఓ, పంచాయతీ కార్యదర్శులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు చక్రధర్‌రావు, యుగందర్‌గౌడ్, హరిప్రసాద్‌గౌడ్, వీరన్న, విష్ణుచిత్తుడు, ఖాజా, వీరేష్, నాసిర్, వెంకటేష్, శ్రీను, అధికారులు, నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

**మద్దూరు, జూన్ 03 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర రైతు దినోత్సవం సందర్భంగా మద్దూరు మండలం రెనివట్ల, పెదిరిపాడు, పల్లెర్ల గ్రామాలలో రైతు వేదిక సంబరాల్లో పాల్గొని కొత్తగా నిర్మించిన రైతు వేదికలను ఎమ్మెల్యే పట్నం నరెందర్‌రెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముందుగా ప్రజలందరికి తెలంగాణ రాష్ట్ర రైతు దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత సాగు నీరు, నాణ్యమైన 24 గంటల్లో కరెంటు అందించడం వలన దేశంలో ఏ రాష్ట్రంలో లేనంత వరిపంట పండించి దేశానికి ఆదర్శంగా నిలిచామన్నారు. తెలంగాణలో పంట సాగుకోసం రైతుబంధు పథకం ద్వారా రైతులకు ఆర్థిక సాయం చేస్తున్న ప్రభుత్వం తెలంగాణదే అన్నారు. రైతన్నలు అకస్మాత్తుగా మరణిస్తే ఆ కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక సాయం రైతు భీమా పథకం ద్వారా అందిస్తున్న ప్రభుత్వం కెసిఆర్ ప్రభుత్వమని పేర్కొన్నారు. రైతులకు ఎక్కడలేని విధంగా ప్రభుత్వ సబ్సిడి ఎరువులు కొదవ లేకుండా అందిస్తుందని, రైతుల కోసం మరెన్నో పథకాలు తీసుకొచ్చి రైతులు రాజులుగా ఉండాలని ఆశిస్తున్న ప్రభుత్వం టిఆర్ఎస్ అన్నారు.

**ధరూర్, జూన్ 03 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన రైతు దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి హాజరయ్యారు. ఎమ్మెల్యేకు మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు శాలువా కప్పి నోటు పుస్తకాలు ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు. రైతు దినోత్సవ వేడుకల్లో భాగంగా ఎద్దుల బండ్ల ర్యాలీని ఎమ్మెల్యే ప్రారంభించి వైఎస్సార్ చౌక్‌నుంచి రైతు వేదిక వరకు వెళ్లడం జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రైతు బాంధవుడు కెసిఆర్ ఆదేశాల మేరకు దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రైతు దినోత్సవ వేడుకలను రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుంది. గద్వాల నియోజకవర్గంలో కూడా అన్ని మండలాలలో గ్రామాలలో రైతు దినోత్సవ వేడుకల సందర్భంగా రైతు వేదికల దగ్గర పెద్ద ఎత్తున రైతులతో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈనెల 12వ తేదీన సీఎం కెసిఆర్ సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కోరారు. మరొక్కసారి సీఎం కెసిఆర్‌ను, అలాగే నన్ను కూడా ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర వినియోగదారుల ఫోరం చైర్మన్ గట్టు తిమ్మప్ప, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు చెన్నయ్య, జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబురామన్‌గౌడ్, వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీధర్‌గౌడ్, ఎంపిపి నజీమున్నిసాబేగం, జడ్పీటిసి పద్మావెంకటేశ్వర్‌రెడ్డి, సర్పంచ్ పద్మమ్మ, మండల పార్టీ అధ్యక్షుడు డిఆర్ విజయ్, వ్యవసాయ మార్కెట్ యార్డు డైరెక్టర్ నర్సింహులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, డిఆర్ శ్రీధర్, జాకీర్, సుధాకర్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.



రైతు దినోత్సవ సంబరాల్లో పాల్గొన్న గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి





ఎద్దుల బండిపై ఎమ్మెల్యే పట్నం నరెందర్‌రెడ్డి








మాట్లాడుతున్న జెట్టి నరసింహ్మారెడ్డి



మాట్లాడుతున్న సింగిల్ విండో చైర్మన్ మాడమోని నరసింహులు



మాట్లాడుతున్న జడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి

**దేవరకద్ర, జూన్03ప్రభాతవార్త:** దేవరకద్రలో శనివారం రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక రైతువేదిక భవనంలో దేవరకద్ర క్లస్టర్ పరిదిలోని రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఈ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తహశీల్దార్ జ్యోతి ఎద్దుల బండిపై సమావేశానికి వచ్చారు. అలాగే బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జెట్టి నరసింహ్మారెడ్డి తప్పెట్లు కొడుతూ సమావేశానికి ఆనందోత్సాహాల మద్య హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి రాజేందర్‌అగర్వాల్, బీసుశ్రీనివాస్‌రెడ్డి, ఈఓ సీత్యానాయక్, మాజీ యంపీటీసీ ఉస్కిళ్ళ వెంకట్రాములు, ఆదిహన్మంత్‌రెడ్డి, దొబ్బలి అంజనేయులు, బండహన్మిరెడ్డి, కొండ భాస్కర్‌రెడ్డి, షరీఫ్‌తో పాటు ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

**గుడిబండలో:** దేవరకద్ర మండలం గుడిబండలో శనివారం రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోపన్‌పల్లి సర్పంచ్ రజిత, యంపీటీసీ గుటం అంజనేయులు, ఉపసర్పంచ్ అరుణ, ప్రత్యేక అధికారి కీర్తన, ఈఓశివకుమార్, కార్యదర్శిపరమేశ్‌లతో పాటు ఆశవర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**కౌకుంట్లలో:** దేవరకద్ర మండలం కౌకుంట్లలో శనివారం రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసి అన్నపూర్ణ శ్రీకాంత్, వైస్ యంపీపీ తుమ్మల సుజాతశుఖర్‌రెడ్డి, యంపీటీసీ కిష్టన్న, తుమ్మల శేఖర్‌రెడ్డిలతో పాటు ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

**నవాబ్‌పేట, జూన్ 03 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రైతు దినోత్సవం సందర్భంగా కాకర్లపహాడ్ గ్రామ రైతు వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రైతులనుద్దేశించి సింగిల్ విండో చైర్మన్ మాడమోని నరసింహులు మాట్లాడారు. కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ఉపసర్పంచ్‌లు, గ్రామ రైతు కో ఆర్డినేటర్లు, అధికారులు, రైతు సంఘం నాయకులు రైతులు పాల్గొన్నారు.

**రుద్రారంలో:** తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా రుద్రారం రైతు వేదికలో ఉత్సవాలునిర్వహించారు. పిఏసిఎస్ చైర్మన్ నరసింహులు, సర్పంచ్ లలితమ్మ, రైతుబంధు అధ్యక్షులు మధుసూదన్‌రెడ్డి, రైతు కో ఆర్డినేటర్ కృష్ణయ్యగౌడ్, కెసిఆర్ నాయకత్వంలో వ్యవసాయం అంటే దండగ కాదు వ్యవసాయం అంటే పండగ అని రుజువు చేసి, ఈరోజ దేశంలోనే రైతులకు ఎవరు చేయలేని పథకాలు రైతుభీమా, రైతుబంధు వంటి పథకాలు ప్రవేశపెట్టిన ఘనత సీఎం కెసిఆర్‌కే దక్కిందన్నారు.

**మూసాపేట, జూన్ 03 ప్రభాతవార్త :** మూసాపేట మండల కేంద్రంతో పాటు పోల్కంపల్లి, వేముల, జానంపేట గ్రామాల్లో శనివారం రైతు దినోత్సవ వేడుకలు పురస్కరించుకుని ఆయా గ్రామాల్లో ఎద్దుల బండ్లతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో తహసిల్దార్ మంజుల, ఎంపిపి గుపని కళావతి కొండయ్య, జడ్పీటిసి ఇంద్రయ్యసాగర్, మండల వ్యవసాయ అధికారి రాజేందర్‌రెడ్డి, ఎంపిడిఓ స్వరూప, ఎంపిఓ సరోజ, మండల రైతుబంధు సమితి అధ్యక్షుడు భాస్కర్‌గౌడ్, మండల సింగిల్‌విండో అధ్యక్షుడు బండ వెంకటేశ్వర్‌రెడ్డి, మండల కో ఆప్షన్‌సభ్యుడు ఎండి జమీర్, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడులక్ష్మి నరసింహయాదవ్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఆయా గ్రామాల ఎంపిటిసిలు, ఉపసర్పంచ్‌లు, ఆయా గ్రామాల రైతు కో ఆర్డినేటర్ అధ్యక్షులు రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

**చిన్నచింతకుంట, జూన్ 03 ప్రభాతవార్త:** రైతు బాగుండాలని సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన కెసిఆర్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని జడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శనివారం రైతు దినోత్సవ ఉత్సవాలను సంబరముగా జరుపుకున్నారు. అమ్మాపూర్, చిన్నచింతకుంట రైతు వేదిక క్లస్టర్‌లలో నిర్వహించిన రైతు దినోత్సవాలకు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఉమ్మడి పాలనలో వ్యవసాయ రంగానికి విద్యుత్ కోతలు, సకాలంలో పంటకు పెట్టుబడి సాయం అందక రైతన్నలు అప్పుల పాలయ్యారని, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక కెసిఆర్ పాలనలో వ్యవసాయ రంగానికి 24 గంటల పాటు ఉచిత విద్యుత్, పంటకు పెట్టుబడి సాయం కింద రెండు పంటలకు ఎకరాకు పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందించి వ్యవసాయం అంటేనే పండగఅనే విధంగా రైతన్నకు స్పూర్తి నింపిన మహానేత కెసిఆర్ ఒక్కరేనని ఆమెకొనియాడారు. చిన్న చింతుంట, అమ్మాపూర్, ముచ్చింతల, వడ్డెమాన్, పర్దీపూర్, లాల్‌కోటలలోని రైతువేదిక క్లస్టర్‌లలో రైతు దినోత్సవం సందర్భంగా ఎడ్లబండ్లు, ట్రాక్టర్లతో ర్యాలీలు చేపట్టి రైతు క్షేమంకై పని చేస్తున్న ప్రభుత్వం కెసిఆర్ ప్రభుత్వం అంటూ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో ఎంపిపి హర్షవర్ధన్‌రెడ్డి, జడ్పీటిసి వట్టెం రాజేశ్వరి రాము, టిఆర్ ఎస్ మండల అధ్యక్షులు కోటారాములతో పాటు అధికారులు మండల స్పెషల్‌అధికారి శ్రీనివాసులు, తహసిల్దార్‌సువర్ణరాజు, ఎంపిడిఓ శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ అధికారి రాజేష్‌ఖన్నా, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, సింగిల్ విండో డైరెక్టర్లు, రైతు సమన్వయ సమితి సభ్యులు, ఏఈఓలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## వలసలను అరికట్టి రైతుల జీవితాల్లో వెలుగులు నింపాం..

(మొదటిపేజీ తరువాయి భాగం)

బతుకుదెరువు లేక, పంటలు పండక, నీటి, కరెంటు, సౌకర్యాలు లేకపోవడంతో వేరే రాష్ట్రాలకు వలసలు వెళ్లే వారని, వారి కుటుంబాల పరిస్థితులను అర్థం చేసుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రైతులకు అండగా నిలిచి ఉచిత కరెంటును అందిస్తున్నారని, పంట పొలాలకు పుష్కలంగా నీటిని సమకూర్చారని, పంట పెట్టుబడి కింద రైతుబంధు, ఉచిత వితనతనాల పంపిణీ ఏర్పాటు చేసి రైతులు ఏ విధంగా నష్టపోకూడదని అహర్నిశలు శ్రమిస్తున్నారని ఆయన అన్నారు. తెలంగాణలో ఏ రైతును అడిగిన సంతోషంగా తమ కుటుంబాలతో ఏ ప్రాంతం వాళ్ళు, ఆ ప్రాంతంలో నివసిస్తున్నట్లు ఆయన సూచించారు. నేడు రైతు వేదికలను అందంగా ముస్తాబు చేసి, రైతులు సంబరాలు చేసుకోవడంపై ఆయన సంతోషంగా ఉందన్నారు. అధికారులు ప్రజాప్రతినిధులు, ప్రజల సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అంతకుముందు పెద్దగూడెం వ్యవసాయ మహిళా కళాశాల విద్యార్థులు సాయి శరణ్య మాట్లాడుతూ... ఒకప్పుడు ఆడపిల్లలు పుడితేనే భారంగా భావించేవారని, ప్రస్తుత తెలంగాణలో గర్భిణీ స్త్రీ నుండి బిడ్డ పుట్టే వరకు సంరక్షణ బాధ్యత కేజీ టు పీజీ ఉచిత విద్య అందిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. కళాశాల విద్యార్థి సుప్రజ మాట్లాడుతూ... వ్యవసాయ కళాశాలను ఏర్పాటు చేయడం ద్వారా సుదూర ప్రాంతాలకు వెళ్లకుండా, ఈప్రాంతంలోనే తాము చదువుకోగలుగుతున్నామన్నారు. నేర్చుకున్న విషయాలను రైతులు ఉన్న తమ తల్లిదండ్రులకు వివరించడం ద్వారా వారు పంట సాగు చేసుకోవడంలో ఉపయోగపడుతున్నాయని ఆమె తెలిపారు. ఈ కళాశాలలో చదువుకుని, భవిష్యత్తులో మంచి మంచి స్థాయిలలో విద్యార్థులు ఉండేందుకు ఒక వేదికగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కొంతమంది రైతులు తమ అనుభవాలను వేదికపై వివరించారు. రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగి మాట్లాడుతూ... ప్రస్తుతం నీటి సౌకర్యాలతో వ్యవసాయం ద్వారా అధిక దిగుబడి పొంది, ఆదాయం పొందుతున్నట్లు ఆయన వివరించారు. ఈశ్వరయ్య మాట్లాడుతూ... 3.5 ఎకరాలలో పంటలు పండిస్తున్నానని, పంటల మార్పిడి ద్వారా అధిక ఆదాయాన్ని పొందుతున్నానని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన పొందాలని ఆయన అన్నారు. మోహన్ రెడ్డి మాట్లాడుతూ... ప్రభుత్వం ఉచిత కరెంటు నీటి సౌకర్యం కల్పించినందున వ్యవసాయం సాగు అభివృద్ధి చెందిందని ఆయన అన్నారు. హరీష్ రెడ్డి (అంగవైకల్యం కలిగిన రైతు) కొత్తకోట, పది ఎకరాలలో వరి



ఉత్తమ రైతు రవిసాగర్‌ను సన్మానిస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి

పంట సాగు చేసి అధిక దిగుబడి పొందుతున్నానని, వ్యవసాయ అధికారి సూచనల మేరకు ప్రస్తుతం ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్నట్లు ఆయన వివరించారు. వ్యవసాయ శాస్త్రవేత్త డా. భరత్ భూషణ్ మాట్లాడుతూ... భూమిలో నత్రజని శాతం తెలుసుకుని పంటలు ఎంచుకోవాలని ఆయన అన్నారు. దీని ద్వారా భవిష్యత్ తరాలకు మనం సాంవంతమైన భూమిని అందించిన వారం అవుతామని ఆయన అన్నారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులకుఅనుకూలంగా పంటకాలాన్ని ముందకు తీసుకువచ్చే విధంగా పంట వేయాలని ఆయన తెలిపారు. డా.శైల శాస్త్రవేత్త , పాలెం మాట్లాడుతూ... పంట సాగు చేసే ముందు విత్తన శుద్ధి, నేల శుద్ధికి ప్రాముఖ్యతనివ్వాలని ఆమె అన్నారు. పంట పొలాలకు తెగుళ్ల రాకుండా నివారిస్తుందని, వేప పిండి ఉపయోగించడం ద్వారా పంటలకు పురుగు, తెగుళ్లను నివారించవచ్చునని ఆమె తెలిపారు. పంటలకు తెగుళ్ల వచ్చినప్పుడు శాస్త్రవేత్తల సూచనలు, సలహాలతో మాత్రమే రసాయనాలను పిచికారి చేయాలని ఆమె తెలిపారు. డా.నరసింహారెడ్డి శాస్త్రవేత్త కృషి విజ్ఞాన కేంద్రం, మాట్లాడుతూ... భూమిలోని మిథైల్ విష వాయువును నివారించాలని రైతులకు ఆయన సూచించారు. తడి పొడి విధానాన్ని అవలంభించడం ద్వారా భూమి పాడవకుండా నివారించవచ్చునని రైతులకు ఆయన సూచించారు. ఇప్పటి వరకు 16 జిల్లాలో తడి పొడి విధానాన్ని అమలు చేస్తున్నామని వనపర్తి జిల్లాలో ఈ విధానంపై అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులకు ఆయన సూచించారు. అనంతరం రవి సాగర్, హరీష్ రెడ్డి, స్వామి, ఉత్తమ రైతులను జిల్లా కలెక్టర్‌తో కలిసి మంత్రి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ , ఉద్యాన శాఖ అధికారులు సుధాకర్ రెడ్డి, సురేష్ పెద్దగూడెం వ్యవసాయ మహిళ కళాశాల ప్రిన్సిపాల్, వ్యవసాయ శాస్త్రవేత్తలు, జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్ వ్యవసాయ కళాశాల విద్యార్థులు రైతు వేదిక సభ్యులు స్వయం సహాయక సంఘాల సభ్యులు రైతులు వివిధ వార్డుల కౌన్సిలర్లు, అధికారులు సిబ్బంది ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## సురక్ష దినోత్సవం ఘనంగా నిర్వహించాలి

\- వనపర్తి జిల్లా ఎస్పీ రక్షిత కె.మూర్తి

**వనపర్తి క్రైమ్, జూన్3, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నేడు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబోయే సురక్షా దినోత్సవ వేడుకలలో జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధులు ప్రతి ఒక్కరు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా ఎస్పీ రక్షిత కె.మూర్తి కోరారు. సురక్షా దినోత్సవ వేడుకలలో భాగంగా నేడు ఉదయం జిల్లా పోలీస్ వాహనాలతో 9 గంటలకు భారీ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని, పాలిటెక్నిక్ కళాశాల నుండి ప్రారంభమయ్యే ఈ ర్యాలీ శంకర్ గంజ్, గాంధీ చౌక్, గాంధీ నగర్, రాజీవ్ చౌక్, బస్ డిపో , మర్రి కుంట ఎస్పీ కార్యాలయం వద్ద ముగుస్తుందని ఆమె తెలిపారు. పోలీసు వాహనాల ప్రాముఖ్యతను ప్రజలందరికీ తెలియజేయడమే ఉద్దేశ్యంగా ఈ ర్యాలీని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఉదయం 11 గంటలకు వనపర్తి టౌన్ పోలీస్ స్టేషన్‌లో జిల్లా పోలీస్ ఆధ్వర్యంలో పోలీసుల పనితీరును సూచించే విధంగా పోలీస్‌శాఖలో వినియోగిస్తున్న సాంకేతిక విశిష్టతను తెలియపరిచే విధంగా స్టాల్స్‌ను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. సాయంత్రం 5 గంటలకు జిల్లా పోలీస్ కార్యాలయంలో వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అనంతరం పోలీస్ శాఖలో ప్రతిభ కనబరిచిన పోలీసులకు ప్రశంసా పత్రాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు.

## సురక్ష దినోత్సవ వేడుకలలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలి : జిల్లా ఎస్పీ

**మక్తల్, జూన్ 3 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆదివారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సురక్ష దినోత్సవం ఘనంగా నిర్వహించడం జగుతుందని అందుకు కావాల్సిన ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎస్పీ వెంకటేశ్వర్లు అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలో పోలీస్ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి ఆదివారం పోలీస్ దినోత్సవం సందర్భంగా ఉదయం 7 గం.లకు జిల్లా ఎస్పీ కార్యాలయంలోపోలీసులు, పోలీసు వాహనాలతో జిల్లాకేంద్రంలో ఎస్పీ కార్యాలయం నుండి ఓల్డ్‌బస్టాండ్, సత్యనారాయణ చౌరస్తా, అంబేద్కర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని అనంతరం ఉదయం 10 గం.ల నుండి సాయంత్రం 5 గం.లకు ప్రజలకు, విద్యార్థులకు సందర్శన కొరకు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సాయంత్రం 7 గం.లకు జిల్లా అధికారులతో ప్రజాప్రతినిధులతో ప్రత్యేక సభ ఏర్పాటు చేయడం జరుగుతుంది. కార్యక్రమానికి ప్రజలు, యువకులు, విద్యార్థులు పెద్ద మొత్తంలో హాజరై జయప్రదం చేయాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ నాగేంద్రుడు, డీఎస్పీ వెంకటేశ్వర్‌రావు, ఆర్ఐలు దేవిడ్ విజయ్‌కుమార్, కృష్ణయ్య, ఎస్బీసిఐ రామ్‌లాల్, సూపరింటెండెంట్ శంకర్‌లాల్, సిసి అక్రమ్ పాల్గొన్నారు.